సంపుటము 11. సంచిక 186 Regd H. 46 Estd 1925

గోలకొండపత్రిక

102118

హైద్రాబాదు శనివారము 27-7-1957 సంపాదకుడు ఎస్. సరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయా పైసలు

సమాధివేది అయిన కల్యాణ మంటపం

కెయిరోలో ఇల్లు కూలి 62 మంది మృతి

కెయిరో, జులై 23

గతరాత్రి కెయిరోలో ఒక పెండ్లి జరుగుతున్న ఇల్లు కూలిపోగా కల్యాణ మంటపం సమాధివేది అయింది.

ఈ ప్రమాదంలో పెండ్లికుమార్తెతోపాటు 62 మంది చనిపోయినారు, మరో 69 మంది గాయపడినారు.

ఈ పెండ్లికి హాజరయిన 200 మంది అతిథులూ బ్యాండుమేళంతో పాటూ ఒక గాయకుని గానసభలో ఉండగా ఇల్లు కూలింది.

కేటలాగు సలహా ఉచితం
ఎండ్ కో రిజిస్టర్డ్
డివిరోడ్ బాష్ని
గోపాలపురం తూ॥ గో॥ జిల్లా
మెహపాడ
చర్మ సుఖవ్యాధులకు చికిత్సాగారంటే

రాష్ట్రంలో పరిశ్రమల నిర్దుష్టవ్యూహానికు సలహాసంఘ నిర్మాణం

11 గురు మంత్రులతో కొత్త నేపాల్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం

ఖాట్మండు, జులై 26

డా॥ కె. ఐ. సింగ్ ప్రధానిగా 11 మంది మంత్రులు గల కొత్త నేపాల్ మంత్రివర్గం యీసాయంత్రం 4 గంటలకు రాజప్రాసాదంలో ప్రమాణ స్వీకారం కావించింది. పదిహేను దినాల రాజపాలనలో నేపాల్‌లో నెలకొన్న సంక్షోభం తీరిపోయింది.

మంత్రుల్లో ఇద్దరు డా॥ కె. ఐ. సింగ్ నాయకత్వాన గల యునైటెడ్ డెమోక్రాటిక్ పార్టీకి చెందినవారు. మిగిలిన ఐదుగురు స్వతంత్రులు.

నూతన మంత్రివర్గాన్ని ప్రకటిస్తూ నేపాల్ రాజు అన్ని వర్గాల బలాన్ని సంతరించుకోగలదని ఆశించారు.

కొత్త మంత్రివర్గంలోనివారు: డా॥ కె. ఐ. సింగ్ (ప్రధాని), పరశురాం భకియా మోతే, సి. బి. సింగ్, పద్మనర సింగరాణా, రాయిస్ మహ్మద్, దంబర్ బహదూర్ సింగ్, రుల్ బహదూర్ బింబే జీవరాజ్ శర్మ, భూపేంద్ర విక్రంషా, భూపాలమాన్ సింగ్, లక్ష్మీ ప్రసాద్ దేవోక్త.

కాఫీహౌసుల మూసివేత

న్యూఢిల్లీ, జులై 26

శ్రీ పెద్దా, మరో ప్రశ్నకు అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిస్తూ, [illegible] కాఫీ హౌసులన్నిటినీ కార్మికులు మూసివేయడానికి నిశ్చయించారని లోకసభలో చెప్పారు.

ఇప్పటికే విజయవాడ, గుంటూరు అవెన్యూలలోని, బెజవాడలోని కాఫీ శాలలను మూసారు.

ఈ కాఫీహౌసులను నడపడంలో కాఫీ బోర్డు 1953-1956 ల మధ్య 4 లక్షల 31 వేల రూపాయలు నష్టపోయింది. ఈ కాఫీ హౌసుల మూసివేతవల్ల వాటిలో పని చేస్తున్న 1,016 మంది నిరుద్యోగులవుతారని మంత్రి చెప్పారు.

నేడే హైద్రాబాద్ రాక

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత వరత్న కల్ప కనిపెట్టిన వారు.

హైదరాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన తాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠిరోడ్, ఫోన్: 5591 సంప్రదించవచ్చును.

సంప్రదించు వేళలు:
ఉ॥ 9-0 గం॥ నుండి 12-30 వరకు & సా॥ 4-0 గం॥ నుండి 7-30 గం॥ వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం నిమిత్తం ఉండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యములు పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారుచేయబడినది.

అన్నివిధములైన దీర్ఘ వ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము.

అన్ని క్యాంపుల అడ్రసులకు, ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

FOR FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

ఆంధ్రప్రదేశ్ బంజారా సేవాసంఘం ప్రతినిధులు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలిసి మాట్లాడారు. ఫొటోలో ఎడమనుండి కుడికి: శ్రీ పి. లక్ష్మణ్, శ్రీ బి. లాల్ సింగ్ (కార్యదర్శి), శ్రీ దీపలాల్ చౌహాన్ (అధ్యక్షుడు), రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, శ్రీ వి. జోగానాయక్ (ఉపాధ్యక్షుడు), శ్రీ మదిరాం రాథోడ్, శ్రీ సి. నాంకూ నాయక్. —ఫొటో: "హనగ్రాఫ్"

జపాన్ వరదల్లో 2 వేలమంది మృతి

ఒమూరా, ఇషాయా నగరాల్లో 28 అంగుళాల వర్షపాతంవల్ల పదివేల ఇండ్లు నేలమట్టం

టోకియో, జులై 26

నిన్న క్యుషూకువాయవ్యంగా సంభవించిన భీకరమైన తుఫాను విభత్సంవల్ల 2 వేలమంది చనిపోయారనీ, అనిశ్చిత సంఖ్యలో అనేకులు [illegible] 10000 ఇండ్లు కొట్టుకొనిపోయాయనీ తెలుస్తున్నది.

ఇషాయా ప్రాంతం దాదాపు 15 అడుగులలోతు నీటమునిగిపోయిఉంది. ఈ ఒక్క నగరంలోనే 10 వేల ఇండ్లు నాశనమై కొట్టుకుపోయాయి.

నాగసాకివద్దగల ఒమూరా నగరములో వందలాది ప్రజలు వరదల్లో చనిపోయారు.

ఈ రెండు నగరాలకూ ఏ విధమైన రాకపోకల సౌకర్యాలుగాని, కమ్యూనికేషన్లుగాని లేవు. రైలుదారికూడా అనేకచోట్ల గండ్లుపడింది. ఇక్కడ వర్షాలవల్ల అనేక ప్రాంతాల్లో భూమి క్రుంగిపోయి మరోవందమంది మరణించారని తెలుస్తున్నది. కోస్తానగరాలన్నీ నేడుదెబ్బతిన్నాయి. ఎందరుమరణించారో లెక్కలు తేలలేదు.

ఒమూరావద్ద దాదాపు 500 మంది నీటిలో మునిగిపోయి నిలిచిపోయిన ఒక ఎక్స్‌ప్రెస్ రైలులో అలాగే ప్రాణాలు విడిచారని తెలుస్తున్నది.

ఈ ఉదయంనుండి వర్షపాతం తగ్గి వరదలు కొంత తగ్గాయి.

కుమామోటో, ఒమూరా, ఇషాయాల్లో మిగిలిఉన్న ఇండ్లమీద కొందరు ప్రాణాలు దక్కించుకుంటూ సహాయంకోసం ఆర్తనాదాలు చేస్తున్నారు.

ఈ ప్రాంతంలో కురిసినవర్షం 28 అంగుళాలుంటుందని సెంట్రల్ అబ్జర్వేటరీ భోగట్టా యిస్తున్నది.

రాజకీయ బాధితుల సంతానానికి అన్ని స్థాయిల్లో ఉచితవిద్య

ఏపార్టీవారైనాసరే: మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జులై 26

మద్రాసు రాష్ట్రంలో స్వాతంత్ర్య పోరాటమందుపాల్గొన్న పేద రాజకీయ బాధితుల సంతానానికి ఉచితవిద్యా సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఈ రాజకీయ బాధితులు యిప్పుడు కాంగ్రెసులోనేకానీ, లేక మరో రాజకీయ పక్షంలో చేరిన వారైనా యీ సౌకర్యం వర్తించగలదు.

ఈ సౌకర్యం అన్నివిద్యాస్థాయిల్లోనూ రాజకీయ బాధితులకు లభించుతుంది.

బడ్జెటు ఆమోదం సందర్భంగా ఆర్థికమంత్రి కావించిన యీ ప్రకటనకు అసెంబ్లీ సభ్యులందరూ హర్షిస్తూ కరతాళాలు చేశారు.

"టీ"కి హిందీ తర్జుమా ఎంత తేలికగా ఉంది!

న్యూఢిల్లీ, జులై 26

"టీ" పదం అందరికీ అర్థమయ్యేదే. కాని హిందీ పత్రికావాదులు దానికి కూడా తర్జుమాను సృష్టించారు. ఆ తర్జుమా కొండ పీటి చేతాడు వలె సుదీర్ఘం కూడాను!

ఈ మధ్య ఒక హిందీ పత్రిక (యు. పి) టీకిచేసినతర్జుమా ఇది: "దుగ్ధశర్కరామిశ్రిత పేర్వతోత్పన్న పలాశమయీ పాయ."

నేడులోకసభలో యీహిందీ తర్జుమాను ప్రస్తావించి కమ్యూనిస్టుసభ్యుడు సర్జూపాండే అందుబాటులో ఉండని యిటువంటి చిరిత్ర అనువాదాలను చేయకుండా హిందీ పత్రికావాదుల్ని అదుపులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

తమపని ఇతరులపై పెట్టే మంత్రులు

లోకసభలో స్పీకర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 26

అనివార్యమైన పని ఉంటే తప్ప మంత్రులు పార్లమెంటరీ కార్యక్రమాన్ని విసర్జించి వెళ్లిపోరాదని నేడు లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ మంత్రులకు హెచ్చరిక చేశారు.

ఈవేళ తనశాఖకు చెందిన ప్రశ్నకు కమ్యూనికేషన్లశాఖ ఉపమంత్రి రాజబహద్దుర్ జవాబులిస్తారని స్పీకర్‌కు టీటీ వ్రాసి బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డా॥ కేస్కార్ లోకసభనుండి వెళ్ళిపోయారు. అందులో తన కారణాలను కూడా వివరించలేదు.

దానిపై స్పీకర్ ఇలా హెచ్చరిక చేశారు:

"డాని కేస్కార్ తన పని రాజబహద్దర్‌కు అప్పగించి వెళ్ళిపోయారు. మంత్రులు పార్లమెంటరీ కార్యక్రమాన్ని మించి కురేవనికి ప్రాధాన్యం యివ్వరాదు. ఇక అనివార్యమైతే తప్ప, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి ఆహార విషయంగాని అలాంటిప్రధాన విషయంగాని చూడడంలేదు. పార్లమెంటుపని చూసుకొని వెళ్ళితే మునిగిపోయేదిలేదు మంత్రులు తాముగాని తమ డిప్యూటీలుగాని పార్లమెంటు సభలకు హాజరుగా ఉండేట్లు చూసుకోవాలి."

జరిగిన ప్రగతితో సంతృప్తి పడాలి

ప్లానింగ్ కమిషన్ టార్జెట్‌ను విద్యాశాఖ సాధించేట్లు లేదని లోకసభలో శ్రీమాలి

న్యూఢిల్లీ, జులై 26

దేశంలో ప్రాథమిక విద్యా విస్తరణకు ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన టార్జెట్‌ను ద్వితీయ ప్రణాళికాంతంలోగా సాధించే అవకాశం లేదనీ మన విద్యా పరిస్థితి టార్జెటుకు సుదూరంగా ఉంటున్నదనీ యీవేళ లోకసభలో విద్యాశాఖడిమాండ్లపై చర్చను ఉద్దేశించి ఉప్యూటీ విద్యా మంత్రి డా॥ శ్రీ మాలి అన్నారు.

నేడు లోకసభలో విద్యాశాఖ డిమాండ్లు మొత్తం 25 కోట్లు ఆమోదింపబడ్డాయి.

డా॥ శ్రీమాలి చర్చకు జవాబిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యాసమస్యను ఆలోచించాలనీ తగినంత ధనం ఉన్నప్పుడు తప్ప, లేక పరిణామ జరిగినప్రగతితోనే సంతృప్తిపడాలనీ, అన్నారు. ప్రభుత్వం మొత్తం విద్యా విధానాన్ని సంస్కరించ ప్రయత్నిస్తున్నదనీ కాని ఫలితాలు సత్వరగానే సాధ్యం కావడం లేదనీ ఆయనరాశారు. టీచర్లలో క్వాలిటీ పెరుగనిదే విద్యా విధానం బాగు పడదని కూడా ఆయన అన్నారు.

అన్ని విద్యా ప్రణాళికల్లోనూ టీచర్ల క్వాలిటీ పెంపుదలకే అత్యధిక ప్రాధాన్యం యివ్వబడిందనీ అన్ని స్థాయిల్లోనూ టీచర్ల జీతాలు పెంచవలసిందిగా రాష్ట్రాలను కోరామనీ యీ జీతాల పెంపుదలవల్ల అయ్యే అదనపు ఖర్చులో (ప్రాథమిక, మాధ్యమిక ఉపాధ్యాయులకు సంబంధించి) సగం కేంద్రం భరిస్తుందనీ డా॥ శ్రీ మాలి తెలిపారు.

సాంకేతిక విద్యా రంగంలో గత కొన్నేండ్ల ప్రగతి సంతృప్తికరంగా ఉందని శ్రీమాలి ప్రస్తావించారు. జమ్మూ కాశ్మీర్‌లో తప్ప అన్ని జిల్లాహెడ్డుల లోనూ డిగ్రీ, డిప్లొమా కోర్సులకు సౌకర్యాలున్నాయి. గత పదేండ్లలో యీ కోర్సులకు చేరే వారి సంఖ్య రెట్టింపైంది. ఉపాధ్యాయుల్యేవారి సంఖ్య మూడు రెట్లయింది. 1951 నాటికి దేశంలో 10 వేలమంది డిగ్రీహోల్డర్లు, 20 వేలమంది డిప్లొమా హోల్డర్లుఉండగలరు అని శ్రీ మాలి వివరించారు.

ఈ మధ్య ఇంజనీరింగ్ పాలిటెక్నిక్కుల్లో శిక్షణ శక్తిని అభివృద్ధి పరిచేపనిని ప్రభుత్వం ఆమోదించింది. ఇంజనీరింగ్ కేంద్రంనాస్ కిరణింగ్ గ్రాంటు 8.4 కోట్లు కిరణింగ్ గ్రాంటు 82 లక్షలు భరిస్తుంది. ప్రాజెక్టులో సాంకేతిక నిపుణుల కొరతను తీర్చేందుకు ఒకేసారిగా మూడు హయ్యర్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్లను నాలుగు ప్రాంతీయ శిక్షణ పాఠశాలను ప్రభుత్వం ప్రారంభించగలదని మాలిఅన్నారు.

ధనాభావంవల్ల కృంధోచితవిద్యను ప్రవేశ పెట్టడం సాధ్యపడదని ఆయన చెప్పారు.

మహిళా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదనీ ఎక్కువ మంది ఆడటీచర్లను రిక్రూట్ చేసుకోవాలని రాష్ట్రాలను కోరిందనీ ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటన

'కొత్త పరిశ్రమలకై పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నవల్ల యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నామనుకోరాదు'

ఆర్.టి.డి. విస్తరణ కాలోచన

హైద్రాబాద్, జులై 26

ఆంధ్రప్రదేశ్ శాసనసభ యీవేళ పరిశ్రమలు, రోడ్డురవాణా పద్దులకు సంబంధించిన రు 66764000 ల డిమాండ్లను ఆమోదించింది. రాష్ట్రంలో పరిశ్రమలు నష్టంమీద నడుస్తున్నాయనీ వాటి పరిస్థితి ఏ గుర్తులేదని ప్రతిపక్షం కావించిన విమర్శను అంగీకరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బుణరూపంలో గాని వాటాలరూపంగాని ప్రభుత్వ ధనం ఉన్న పరిశ్రమల సక్రమ నిర్వహణకు సహకారాల్లో సలహాలిచ్చేందుకు శాసన సభ్యులు, అధికారులు, యజమానులు, కార్మిక ప్రతినిధులతో కూడిన సలహా సంఘం త్వరలో ప్రభుత్వం ఏర్పరస్తుందని ప్రకటించారు.

(డిమాండ్లను ప్రతిపాదిస్తూ మంత్రి కావించిన విపులమైన వివరాలు రెండో పేజీలో.)

ప్రభుత్వానికి పరిశ్రమల [illegible] ప్రజాప్రయోజనాల పరిరక్షణ అజ్మాయిషీ అధికారాన్ని త్వం స్వీకరించదలుస్తున్నది లోలిచర్యయే నిజాం సుగర్ ఫాక్టరీ అడ్మినిస్ట్రేటర్ నియామకాని యించడం అని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి తెలిపారు.



సిద్ధాంతకర్తాతానురోడ్డురవాణా జాతీయీకరణానికి వ్యతిరేకం కానంటూ ముఖ్యమంత్రి అంగీకరించారు. రోడ్డు రవాణాను ప్రభుత్వంలో కొత్తబస్సులు కొనేందుకు చేపట్టేముందు అన్నిఅంశాలూ జరాయించబడిన 160 లక్షలూ గుంపగా ఆలోచించాలని అన్నారు, కృష్ణా, గోదావరి జిల్లాలకు ఇక్కడ మైలుకు 10 పైసల టోటల్ ఆర్.టి.డి.ని విస్తరించడానికి వినియోగించవచ్చునేమో తానాలోచిస్తానని అన్నారు.

ఆర్.టి.డి. విస్తరణ విషయం మైలేజీ, ప్రాడ్‌కాస్టింగ్ మంత్రి ఆహార విషయంగాని అలాంటిప్రధాన విషయంగాని చూడడంలేదు. పార్లమెంటుపని చూసుకొని వెళ్ళితే మునిగిపోయేదిలేదు మంత్రులు తాముగాని తమ డిప్యూటీలుగాని పార్లమెంటు సభలకు హాజరుగా ఉండేట్లు చూసుకోవాలి.

శత్రుభీతి విసర్జించి ప్రగతిని సాధించాలి

ప్రమాణ స్వీకారానంతరం కాశ్మీర్ ప్రధాని బక్షీ ఉద్బోధ: ఏడుగురితో నూతనమంత్రివర్గం

శ్రీనగర్, జులై 23

బక్షీ గులాం మహ్మద్ ప్రధానిగా ఏడుగురు మంత్రులతో నూతన కాశ్మీరు మంత్రివర్గం యీ సాయంత్రం ప్రమాణ స్వీకారం కావించింది.

సర్దారెకియాసత్ కరణ్ సింగ్ బక్షీ గులాం మహ్మద్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి అధ్యక్షత వహించారు.

ప్రమాణ స్వీకారానంతరం బక్షీ విలేకరులతో మాట్లాడుతూ తాను తన శక్తివంచనలేకుండా ప్రజాసేవ చేయడానికి ఉద్యుక్తుడనై ఉన్నానన్నారు.

ఈవేళ బక్షీ మంత్రివర్గంలో ప్రమాణ స్వీకారం కావించిన మంత్రులు వీరు:

శ్యామలాల్ సరాఫ్, దీనానాథ్ మహాజన్, కొల్వాల్ చునీలాల్, మీర్ గులాం మహ్మద్ రాజపురి, షంసుద్దీన్.

మరో మంత్రి – ముస్లిం – పేరు తర్వాత వెల్లడింపబడగలదు.

బ్రాడ్‌కాస్టు ప్రకటన

[illegible] యో ద్వారా ఒక విజ్ఞప్తిచేస్తూ స్వాతంత్ర్య, శాంత్యభ్యుదయాలను పరిరక్షించుకొనేందుకు సమైక్యంగాసంఘటితం కావలసిందన్నారు. ఇంతవరకూ సాధింపబడిన ఆర్థికప్రగతి నవశకానికి నాంది అంటూ బక్షీ సంప్రదాయ సిద్ధముగా మనకు శత్రువులుగా ఉన్న కొందరు [illegible] వారి విధ్వంసకర ప్రయత్నాలనీ హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలూ గైకొంటుందని ఆయన అన్నారు.

1953 ఆగస్టు 9 న తాను కాశ్మీరు ప్రధానిగాబాధ్యతలుస్వీకరించినప్పుడు రాష్ట్రపరిస్థితి అస్తవ్యస్తంగా ఉందనీ ప్రస్తావిస్తూ బక్షీ తాము అడ్డుతాలు సాధించకపోయినా ప్రజా సహకారంతో సత్ఫలితాలు సాధించడంలో ముందంజ వేశామన్నారు.

భారతదేశంతో మమేకమై ప్రస్తుతం ముడివడిఉన్నే శాంతి సౌఖ్యాలు సాధ్యమనీ, శీతయుద్ధకాలంలో తటస్థముగా ఉండగలుగు [illegible] ఉద్ఘాటించారు.

అది నిజాం 'సాగర్ ఫ్యాక్టరీ'!

అసెంబ్లీలో సుందరయ్య విమర్శ

హైద్రాబాద్, జులై 23

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈవేళ చర్చల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని చెడుకులు యీ దిగువ పేర్కొనదగినవి అని సుందరయ్య తెలిపారు.

నేను కూడా పారిశ్రామిక సలహా సంఘ సభ్యుడనే, కాని ఆ సంఘం ఇప్పటివరకూ ఒక్కసారైనా సమావేశం కాలేదు.

— టి. సుందరయ్య.

పసిపిల్లలకు పాలు [illegible] మో హైదరాబాద్ పరిశ్రమల నిజాం సుగర్ ఫ్యాక్టరీ నిజాంసాగర్ ఫ్యాక్టరీ.

— పి. సుందరయ్య.

ఢిల్లీలో కొందరు ప్రతిపక్షమిత్రులు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలశాఖ నేను చేపట్టాలని సూచించారు. ఇప్పుడు ఆ శాఖను మరెవ్వరికైనా అప్పగిస్తే [illegible] తుందంటున్నారు. అందరు మంత్రులకూ అన్ని శాఖలూ [illegible] ఉన్నాయి, చేతినిండా పని ఉంది. [illegible] మరి మంత్రుల సంఖ్య ఎక్కువ చెయ్యాలో ఏమో!

— నీలం సంజీవరెడ్డి.

తంతి తపాలా సమ్మె, పరిస్థితి యథాతథం

ప్రధానినెహ్రూ ప్రశంసనీయధోరణి కనబరచినా తాత్కాలిక సహాయం విషయమై ఫెడరేషన్ అనంగీకారం

న్యూఢిల్లీ, జులై 26

తంతి తపాలాశాఖ ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ కార్యవర్గసభ్యులు యీ వేళ ప్రధానినెహ్రూతో చర్చలు జరిపిన తర్వాతకూడా ఆగస్టు 8వ తేదీ రాత్రితో ప్రారంభం కావలసిన సమ్మె పరిస్థితి ఏమీ మారలేదు. చర్చల్లో కమ్యూనికేషన్లమంత్రి లాల్ బహద్దర్ శాస్త్రి, కార్మికమంత్రి నందా, కమ్యూనికేషన్ల ఉపమంత్రి రాజబహద్దర్లు కూడా పాల్గొన్నారు.

తమ యూనిట్లకు ఆదేశాలివ్వడానికి సంయుక్త కార్యాచరణ సమితి రేపు సమావేశమౌతున్నది.

తంతి తపాలా శాఖవారి జీతాల విషయంలో ప్రభుత్వం విచారణకు నియమించదలిచిన సంఘాన్ని పేకమీషన్ అని పిలవడానికి అభ్యంతరం లేదని ప్రధానినెహ్రూ చెప్పినారు, కాని తాత్కాలిక సహాయం యిచ్చే సమస్యను ఆ విచారణ సంఘానికి వదలడాన్ని గురించి కరవుభృతిని జీతంతో కలిపివేసే విషయంమీద ఫెడరేషన్ ప్రతినిధుల అంగీకారంప్రధాని నెహ్రూ సాధించలేక పోయారనితెలుస్తున్నది.

ప్రభుత్వ వర్గాలు నేటి చర్చల్లో ప్రభుత్వం పరిష్కార మార్గాలన్నీ వినియోగించిందని భావించగా ఫెడరేషన్ వర్గాలు ప్రభుత్వ సూచనలు 'పోస్టు డేటెడ్ చెక్' వలెఉన్నవన్నారు. కేంద్ర పే కమిషన్ సిఫార్సుల ప్రకారమే ఇప్పటి జీవన వ్యయం పెరిగినందున (120 పాయింట్లు ఇండెక్స్)కరవు భృతిఅసలే పెంచాలనిఫెడరేషన్ వాదన

ప్రభుత్వం నియమించే విచారణా సంఘం కేంద్ర ప్రభుత్వోద్యోగులందరి జీతాల విషయాన్ని దేశార్థిక పరిస్థితి, ధరల స్థితి, ద్రవ్యోల్బణస్థితి, ద్వితీయ ప్రణాళికావసరాలు, రాష్ట్రాల్లోని ఉద్యోగుల జీతాల పరిస్థితి ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పరిశీలించగలదని నెహ్రూ తెలియజేశారు. తాత్కాలిక సహాయాన్ని తక్షణమేఇస్తే ప్రభుత్వానికి ఏకపక్షంగా వ్యవహరించాల్సిరాగలదనీ అది అంత అభిలషణీయం కాదనీ కూడా నెహ్రూ వివరించారట.

నెహ్రూ తంతి తపాలా పనివారికి పూర్తి సంతృప్తికరమైన విధానంలో పరిష్కారం సాధించేందుకు ప్రభుత్వం సాయశక్తులా కృషిచేస్తుందనీ కాబట్టి సామరస్యం చూపవలసిన శాఖ సమ్మెకు దిగవలదనీ విజ్ఞప్తి చేశారట. నెహ్రూ చర్యలోని ప్రశంసనీయమేగాని ప్రభుత్వ పాలనాయే ప్రస్తుత పరిస్థితికి హేతువని ఫెడరేషన్ వారి అభిప్రాయం. అందువల్ల సమ్మె పరిస్థితియథాతథంగానే ఉన్నట్లు వివరిస్తూ కార్యాచరణ సమితి కన్వీనర్ బి.ఎన్.ఘోష్ ఒక ప్రకటన చేశారుకూడా.

ప్రభుత్వ పత్రికలు, వాటి సర్క్యులేషన్

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, జులై 26

లోక్‌సభలో పండిట్ డి. ఎస్. శాస్త్రి అడిగిన ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా జవాబు యిస్తూ, భారత ప్రభుత్వ ప్రచురణశాఖ వెలువరిస్తున్న 18 పత్రికల సర్క్యులేషను వివరాలను కేంద్ర సమాచార [illegible] యీ శాఖా మంత్రి, డాక్టర్ బి. వి. కేస్కర్ వెల్లడించారు.

పత్రిక పేరు	విక్రయించబడుతున్న ప్రతులు	ఉచితంగా పంపబడుతున్న ప్రతులు
ఆజ్‌కల్ (హిందీ)	9,404	2,058
ఆజ్‌కల్ (ఉర్దూ)	3,434	1,100
బాలభారత్	12,939	1,875
కాశ్మీర్	2,291	1,280
భగీరథ్	3,825	160
ప్రసారిక	3,585	1,812
మార్ ఆఫ్ ఇండియా	4,734	1,139
ఆలిండియా రేడియో కార్యక్రమ సంచిక	2,956	989
యోజన (ఇంగ్లీష్)	10,000	19,692
యోజన (హిందీ)	7,000	17,500
ది ఇండియన్ లిజర్	5,688	739
ది ఆవాజ్	1273	188
ది సారంగ్	3,093	242

లోపలగా ఉన్న రాచపుండు చికిత్స

చిన్న అణువిచ్ఛేదక యంత్ర వినియోగం

స్టాన్‌ఫోర్డు జులై 26

శరీరంలోపలగా ఉన్న రాచపుండుకు ఒక చిన్న అణువిచ్ఛేదక యంత్ర సహాయంతో చికిత్సచేసే విషయంలో ప్రోత్సాహకర ఫలితాలు లభించినట్లు ఇక్కడి స్టాన్‌ఫోర్డు విశ్వవిద్యాలయ పరిషత్తుకు చెందిన మాల్కాల్మ్ ఎ. బాగ్‌షా, హెచ్. ఎస్. కస్లాన్ అనే రేడియో లజీ శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

స్టాన్‌ఫోర్డు అణువిచ్ఛేదక యంత్రంతో మొదటి సంవత్సరంలో 74 మందికి చికిత్సచేసి చూడగా అందులో మూడింట రెండువంతుల మందికి-49 మందికి-వ్యాధిగ్రస్థమైన కణుతులు తుడిచిపెట్టుకు పోయాయి. ఐదుగురు ఇతర రోగులకు కూడా కణుతులు మాయమయాయి కాని, వారికి శరీరంలోని ఇతర భాగాలకుకూడా పుట్టుకురుపు అప్పటికే వ్యాపించి వుంది. 21 మంది రోగుల విషయంలో చికిత్స వల్ల లాభం లేక పోయింది.

పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల

రిజర్వు బ్యాంక్ నివేదిక

బొంబాయి, జులై 26

రిజర్వు బ్యాంకు 1956-57 సంవత్సరానికై కరెన్సీ మరియు ఆర్థిక వ్యవస్థపై విడుదల చేసిన నివేదికలో పారిశ్రామిక ఉత్పత్తి 1956లో పెరుగుతూనే ఉన్నదనీ, కేపిటల్ మరియు వినియోగ వస్తువుల పరిశ్రమలు-ముఖ్యంగా కొత్తవి ఉత్పత్తిని ఎక్కువగా సాధించినవనీ పేర్కొన్నది.

1955 స్థాయికంటె 8.8 శతి అధికోత్పత్తి సాధించబడింది. పట్టికు రంగంలోని అనేక పరిశ్రమలు ఎంతో పురోగమనాన్ని కనబర్చినవి.

1956 - 57లో వ్యవసాయోత్పత్తి కూడా చాల పెరిగింది. 1955-56 లో 88 లక్షల టన్ను లే ఉత్పత్తి కాగా 1956-57లో 281 లక్షల టన్ను ల ధాన్యం ఉత్పత్తి అయినవి. వాణిజ్య పంటలలో ప్రతి ఉత్పత్తి 20.8 శతి, [illegible] 16.7 శతి పెరిగాయి.

మైసూరు గవర్నర్ ఉదారత

బెంగుళూరు, జులై 26

మైసూరు గవర్నర్ శ్రీజయచామరాజ వడియార్ బహదూర్ రు. 12 లక్షల విలువగల నగలు, భూమి- మొత్తం ప్రభుత్వానికి బహూకరించారు.

సిద్దిపేటకు విద్యుచ్ఛక్తి

హైద్రాబాదు, జులై 26

విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మొన్నసాయంత్రం మెదకుజిల్లా సిద్దిపేటకు వెళ్ళి విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవంచేసి, కొన్ని మొక్కలను నాటి వనమహోత్సవంలో పాల్గొని కాంగ్రెసు కార్యాలయంలోని కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాత్రి హైద్రాబాద్ తిరిగివచ్చారు.

భార్య మరణించినందుకు ఆత్మహత్య

షోలాపూర్, జులై 26

తనభార్యనదిలో మునిగిపోయినట్లు వినగానే హరిభాయి ఫాడ్‌తరె అనే తరత్ గాం గ్రామస్థుడు కత్తితో పొడుచుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

నేటి రాత్రి
"రోజులు మారాయి"
(తెలుగు)
తారాగణం:-
నాగేశ్వరరావు, జమున,
వహీదా రెహమాన్.
తగ్గింపు ధరలపై
నూర్ మహల్ టాకీస్
గోల్ నాక, అంబర్ పేట్ రోడ్
Behar.

హేవళంబి సం॥ ఆషాఢ బ॥ ౩౦
ఉ. 9-58 పుష్య. రా. 7-39
ఉ. శే. వ. 6-50 వరకు.
శాలివాహన శకం: (5-5-1879)
1957 జులై 27 శనివారము.

నిజమెరుగరు!

కొన్ని వందల గ్రామాలలో జనం గ్రామదాన సంకల్పం చేశారు. అనగా అహింసాత్మక విప్లవం జరిగింది. భారతదేశములో కొన్ని వేల గ్రామదానాలిప్పటికి జరిగినవి. కోరాపుట్‌లో గ్రామ నిర్మాణ కార్యక్రమం కూడా ఆరంభమైనది. ఇతరదేశాల నుంచి యీ దృశ్యాన్ని చూడవస్తున్నారు. కాని భారతదేశపు పత్రికలలో ధాని సంగతి యేమంత విలువగలదిగా ప్రకటించబడదు. మామూలు మంత్రి ఒక ప్రసంగంచేస్తే, నాలుగు కాలముల స్థలం దాని కిస్తారు. గ్రామదాన సమాచారం ఎక్కడనో ఒక మూల వేస్తారు. గ్రామదానాలు కొన్ని వేలైనవి గదా, వేలక్కరలేదు-కొన్నివందల గ్రామాలలో రక్తంకండ్లజూచి భూమిని లాగివేయనివ్వండి, వెంటనే ప్రపంచానికంతా ఆ సమాచారం అందిపోతుంది. కాని ప్రేమతో సహకారంతో నలుగురు కలిసి ఒక నిర్ణయం చేసుకుంటే దానికి ప్రాధాన్యం లేదు! లేకుండా వున్నది!

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1957 జులై 27
శనివారం

మన రేవు పట్టణాలు

మన రాష్ట్రానికి సుమారు ఏడు వందల మైళ్ళ పొడుగు గల సముద్రతీరము కలదు. మన రాష్ట్రపు యొక్క ప్రకృతి సంపదలో గణనీయమైనవి యీ రేవు పట్టణాలు. ఆంధ్రప్రదేశ్ సముద్ర వ్యాపారము చరిత్ర ప్రసిద్ధి పొందినది. పూర్వకాలమున విదేశాలలో వాణిజ్యమునకు యీ రేవు పట్టణాలు మిక్కిలి ఉపయుక్తముగా నుండినవి. ఆంధ్ర దేశము విదేశాలకు ఎగుమతులను యీ రేవు పట్టణాల ద్వారా గావించుచు, జగత్ప్రసిద్ధి గాంచినట్లు మన చరిత్ర ఉద్ఘాటించు చున్నది.

మధ్యకాలమున దేశములో వ్యాపించినపరిస్థితుల ఫలితముగా, విదేశ పరిపాలన కారణముగా, మన రాష్ట్రములోని రేవు పట్టణాల ప్రాధాన్యత తగ్గినది. దానితో పాటు విదేశ వ్యాపారము ఆగిపోయినది. పరదేశ ప్రభుత్వము అవలంబించిన ఉద్దేశపూర్వకమైన ప్రతికూల విధానమువలన మన దేశములో పరిశ్రమలుకూడ సన్నగిల్లినవి. తిరిగి యీనాడు ఆ పరిశ్రమలను, ఆ వాణిజ్యమును, ఆ రేవు పట్టణాలను పునరుద్ధరించి అభివృద్ధి చేసికొనవలసి యున్నది.

ప్రస్తుతము భారతదేశములోని రేవుపట్టణాలలో చక్కగా పనిజేయుచున్నవి నాలుగు. బొంబాయి, కలకత్తా, మద్రాసు మరియు విశాఖ పట్టణము అనునవి యీ నాలుగు రేవు పట్టణాలు. విశాఖ పట్టణము ఆంధ్రప్రదేశ్‌లోని రేవుపట్టణము. విశాఖ పట్టణమున నౌకానిర్మాణ పరిశ్రమాగారము నెలకొల్పబడి పనిజేయుచున్నది. ఈ విధముగా మన సముద్రతీర పట్టణాలలో విశాఖ పట్టణము అత్యంత ప్రాధాన్యత కలిగియున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో యితర రేవు పట్టణాలుకూడ కలవు. వీనిలో కొన్ని సహజమైన రేవు పట్టణాలు. వీనిని చక్కగా అభివృద్ధి చేయుటవలన మన వాణిజ్య పరిశ్రమలకు మంచి ప్రోత్సాహము లభించగలదు.

నాలుగు రోజుల క్రింద లోక సభలో ఒక సభ్యుడు యీ రేవు పట్టణాల అభివృద్ధినిగూర్చి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానము యిచ్చుచు భారత ప్రభుత్వ నౌకా శాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ కాకినాడ, మచిలీపట్నము, నర్సాపూర్, భీమునిపట్నము, కళింగపట్నము, బారువా అనునవి ఆంధ్ర దేశమ్ముల్లోని చిన్న రేవులనియు, యీపెసీలకు లైసెన్సు యివ్వబడిందనీ, అవి 7.90 లక్షల టన్నుల శికా కాలమున అభివృద్ధిచేసి మెంటును ఉత్పత్తి చేయగలవనీ ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణలోవలె ఆంధ్రలో కూడ రోడ్డు ట్రాన్సుపోర్టును జాతీయంచేసే ప్రశ్నను ప్రస్తావించి మొత్తం ట్రాన్సుపోర్టు అంశాన్ని చూడడానికి ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పవలసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదా యని సందర్భంలో ఒకకోటి దన్నారు. లవసరమనీ, ప్రస్తుత పరిస్థితులలో ఈ ఖర్చుకు పూనుకోవడం వాంఛనీయమా కాదా అనే విషయాన్ని పరిశీలించ వలసి ఉన్నదని ఆయన అన్నారు.

తెలంగాణలో ఆర్. టి. డి-సంతృప్తికరంగా లేదు

తెలంగాణలో రోడ్ ట్రాన్సుపోర్టు శాఖ సంతృప్తికరంగా పని చేయడం లేదని ఆయనన్నారు. పొరుగురాష్ట్రమైన మద్రాసుతో పోల్చితే ఆదాయకూడ సరిగా లేదన్నారు.

మరోకమిటీ ఏర్పాటు

ఆర్. టి. డి పనిచేసే విధానాన్ని పరిశీలించి ప్రభుత్వానికి తగు సిఫార్సులు చేయడానికిగాను అనుభవజ్ఞులైన ట్రాన్సుపోర్టర్లు శాసనసభ్యులు, ఇతర అనధికారులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని ప్రభుత్వం త్వరలో నియమించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

పరిమిత జాతీయీకరణ

ఆంధ్రప్రాంతంలో ఒకటి రెండు జిల్లాలలో బస్ సర్వీసుల్ని జాతీయం చేయడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నదా అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈవిషయంలో తొందరపడ రాదనీ ప్రభుత్వము శ్రద్ధవహించి వాణిజ్య ప్రయత్నాన్ని జయప్రదం నుండుట సంతోషకరమైన నిర్వహించడానికి కావలసిన నిపుణ సంగతి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముకూడ యీ విషయమై తగిన శ్రద్ధవహించి, కేంద్ర ప్రభుత్వము ఉద్దేశించిన యీ చిన్న రేవు పట్టణాల అభివృద్ధి కార్యక్రమము సత్వరముగా జరుగు యేర్పాటు చేయించుట మిక్కిలి అవసరము.

కన్న కుమారునిపైనే దొంగతనం నేరం

బొంబాయి, జులై 26

తన కుమారునిపైనే ఒక తండ్రి దొంగతనం నేరమారోపించి పోలీసులకు రిపోర్టు చేశాడు.

బలరాం హేంరాజ్ అనే ఆ కుమారుడు జన్మభూమి ఛాంబర్స్‌లోగల తన తండ్రి క్యాషియర్ దగ్గరకువెళ్ళి తండ్రి వ్రాసినట్లు ఒక ఫోర్జరీ ఉత్తరం చూపి రు. 8000 విలువైన బంగారు ఆభరణాలను తీసుకొని పరారి అయినాడు. అయితే ఆ తరువాత పోలీసులు అతనిని అరెస్టు చేశారు.

కొత్త పరిశ్రమలలో ఒక త్రైమాసికంలో నెలకొల్పబడక పోవుటం విచారకరం

కేంద్రాన్ని ఎంగా అభ్యర్థించినా ప్రయోజనం కలగలేదని ముఖ్య మంత్రి

రాష్ట్ర శాసన సభలో పరిశ్రమల శాఖ డిమాండ్లను ప్రతిపాదిస్తూ వివరణ

(మా అసెంబ్లీ విలేఖరి)

హైద్రాబాద్, జులై 26

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో పరిశ్రమలశాఖ రు.6,67,64,000డిమాండ్లను ప్రతిపాదిస్తూ అనుభవజ్ఞులైన వ్యాపారులు, శాసన సభ్యులు, యితర అనధికారులతో ఒక సలహా సంఘాన్ని త్వరలో ప్రభుత్వం నెలకొల్పగలదనీ, ప్రభుత్వం రు. 58 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టిన 56 పరిశ్రమలు పనిచేసేందుపై ఆ సంఘం సలహాయిస్తుందనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలలో ఒకదానిని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పనందుపై ఆయన విచారాన్ని ప్రకటించారు. ఆంధ్రప్రాంతంలో కూడ ట్రాన్సుపోర్టు విధానం జాతీయం చేయబడవచ్చునని సూచించారు.

హైదరాబాదు పరిశ్రమలకు రు. 1,20, పరిశ్రమలఅభివృద్ధికి పిటల్ ఔట్లేకు రు. 8,800, రోడ్డుట్రాన్స్‌పోర్టుకు రు. 1,65,37,500 స్టేట్ వర్క్సుకు రు. 8,000 లకూ డిమాండ్లను ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి తెచి పెడుతున్నది. ప్రస్తుతప్రతినిధితో గల ఒప్పందం ఒకటి రెండు సంవత్సరాలలో పూర్తి కాగానే ఫ్యాక్టరీ మేనేజిమెంటును ప్రభుత్వం స్వీకరిస్తుందని ముఖ్య మంత్రి అన్నారు. ఈలోగా ఫ్యాక్టరీ వ్యవహారాల్ని చూడడానికై ఒక ఉద్యోగి నియమించబడినారు. ఫ్యాక్టరీతో చేర్చబడి ఉన్న చెరకు ఎస్టేట్ ప్రత్యేకంగా నిర్వహించబడేటట్లు ఏర్పాటుచేసి అది పని చేసే విషయమై పొదుపు జరుపబడుతుందన్నారు.

సింగరేణి కాలరీల అభివృద్ధి

సింగరేణి కాలరీలకు సంబంధించిన కొన్ని విస్తరణ పథకాలకు కేంద్ర ప్రభుత్వం రు. 10 లక్షల్ని మంజూరి చేసినట్లు ముఖ్య మంత్రి వెల్లడించారు. ఈసంవత్సరం కాలరీల విస్తరణకు రు. 65 లక్షల పథకాన్ని వారికి సమర్పించగా అందలిభాగంగా ఈమొత్తం మంజూరయింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతమధ్యే కాలానికి రు. 6 కోట్ల ఖర్చులో బొగ్గు ఉత్పత్తిని 80 లక్షల టన్నులకు హెచ్చించాలని సంకల్పించబడిందనీ, ఈ కార్యక్రమానికి ధన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం సైద్ధాంతికంగా అంగీకరించినదనీ యనన్నారు.

సిర్పూరు ఫ్యాక్టరీలు

సిర్పూరు పేపర్ మిల్స్ మరియు సర్ సిల్కులను గురించి ప్రస్తావించి ఈసంస్థలలో 25శతి షేర్లే ప్రభుత్వానికున్నవని ముఖ్య మంత్రి అన్నారు. ఒకటి రెండు కోట్ల రూపాయిల్ని ఖర్చు చేయగల్గితే ఈ ఫ్యాక్టరీల్ని బాగా అభివృద్ధి పరచవచ్చు. అయితే బిర్లాలు యిప్పుడు వాటిని నిర్వహిస్తున్నారు. వాటిపై ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి వారికి యిష్టంలేదు. రాష్ట్ర ప్రభుత్వ షేర్లు తక్కువవున్నందున ప్రభుత్వానికి అతృప్తి లేదు. ఋణాన్ని యివ్వాలా లేక ఎక్కువ షేర్లను తీసుకోవాలా అనే ప్రశ్నను ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నది.

కొత్త పరిశ్రమలు కేటాయించనందుకు విచారం

దేశంలోని అన్ని భాగాలలో ఎన్నో కొత్త పరిశ్రమలు నెలకొల్ప బడుతుండగా ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక్కటి కూడ కేటాయించబడక పోవటానికి ముఖ్య మంత్రి తన విచారాన్ని వెలిబుచ్చారు. ఇక్కడ కూడ ప్రభుత్వ రంగంలో కొన్ని పరిశ్రమల్ని నెలకొల్పేటట్లు కేంద్రాన్ని ఒప్పించడానికి పూర్వ హైద్రాబాద్, ఆంధ్ర ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు విఫలమైనవి. ఒక ఎరువుల ఫ్యాక్టరీ అయినా యిక్కడ నెలకొల్పబడుతుందని ఉభయ ప్రభుత్వాలూ గాఢంగా విశ్వసించగా మరోచోట దానిని నెలకొల్పడానికి చివరకు కేంద్రం నిర్ణయించినది. రాష్ట్రం పటా నాల్గు లక్షల టన్నుల రసాయనిక ఎరువుల్ని వినియోగించుకోగలదు. ఈ ఫ్యాక్టరీకి బాగా తగియున్న కొత్తగూడెంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పాలని యిప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నదన్నారు. ఈలోగా ప్రయివేటు వ్యక్తులు ఈఫ్యాక్టరీని నెలకొల్పడానికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయగలదు.

లఘుపరిశ్రమల్ని నెలకొల్పడానికి పథకం

రేడియో కంపోనెంట్సు, ప్రాక్సనల్ హార్నుపవర్ ఇంజన్లు, సైకిల్ భాగాలు మున్నగు వాటి ఉత్పత్తికి లఘుపరిశ్రమల్ని నెలకొల్ప వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్రప్రభుత్వం ఒక పథకాన్ని సమర్పించినదని ముఖ్యమంత్రి వెల్లడించారు ఈ విషయమై కొన్ని గ్రాంటులు లభించగలవని ఆశించబడుతున్నదన్నారు.

కేంద్రప్రభుత్వం రు- 24 లక్షల వరకూ ఆర్థిక సహాయాన్ని ఇంతవరకు యిచ్చింది. రాష్ట్రపరిమితిని బట్టిచూస్తే ఈ సహాయం సరిపోదు. గ్రాంటును హెచ్చించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది. రాష్ట్రానికి మంజూరి చేయబడిన రు. 24 లక్షలలో రు. 6లక్షలు గ్రాంటుగానూ, మిగిలినది అప్పుగానూ యివ్వబడింది.

ప్రధాన పరిశ్రమలు

ప్రధాన పరిశ్రమలు సిమెంటు మరియు చక్కెరలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం రెండు సిమెంటు ఫ్యాక్టరీలు ఉత్పత్తిని సాగిస్తున్నవి. ఆరు నిర్మాణంలో ఉన్నవి. అవి త్వరలో ఉత్పత్తిని ప్రారంభించ గలవని ఆశించ బడుతున్నవి. రాష్ట్రం లో అనేకసిమెంటుఫ్యాక్టరీలుంచేసిమెంటు ధరతగ్గాలని లేదని ఆయనన్నారు. దేశమంతటా ఉత్పత్తి అయిన సిమెంటు సమీకరించబడి తరువాత ప్రతి రాష్ట్రానికి నిర్ణీత కోటా కేటాయించ బడుతుందన్నారు.

సభ్యుల సూచనలు

పరిశ్రమలు, ఆర్. టి. డి. పరిశ్రమల అభివృద్ధికి కేపిటల్ ఔట్లే మున్నగు వాటిక్రింద మొత్తం రు.6.68 కోట్లకై ముఖ్యమంత్రి ప్రతిపాదించిన డిమాండ్లపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు రాష్ట్రానికి నిర్దిష్టమైన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని కీలక పరిశ్రమల్ని జాతీయం చేయాలనీ, తెలంగాణలోగల రోడ్ ట్రాన్సుపోర్టు జాతీయీకరణ విధానాన్ని ఆంధ్ర ప్రాంతానికికూడ విస్తరింపజేయాలనీ, అవసరమైతే రోడ్ ట్రాన్సు పోర్టు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడంద్వారా అలా చేయాలనీ, రాష్ట్రంలో పరిశ్రమలు పనిచేసే విధానాన్ని పరిశీలించడానికి కమిటీని నియమించాలనీ, పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక మంత్రి ఉండాలనీకూడ సభ్యులు సూచించారు.

శ్రీ బి. రత్నసభాపతి (సో) ఆంధ్రలో ప్రభుత్వం మంత్రుల మిత్రులకు బస్ రూట్లను కేటాయిస్తున్నందున జాతీయం చేయడానికి సుముఖంగా లేదన్నారు.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు (కాం) రాష్ట్రంలోని పరిశ్రమలలోనికి రాజకీయాలు ప్రవేశించినందున, వాటి నిర్వహణలో ఖర్చు పెరిగినందున ఎక్కువ లాభాలు రావడం లేదన్నారు. పరిశ్రమల నిర్వహణకు నిజాయితీ పరుల్ని నియమించాలన్నారు.

శ్రీ జి. వి. వెంకటస్వామి (కాం) సిర్పూర్ పేపర్ మిల్సు మరియు సర్ సిల్కు లిమిటెడ్‌ను తిరిగి ప్రభుత్వం స్వాధీన పర్చుకోవాలన్నారు. బిర్లాల యాజమాన్యంలో ఫ్యాక్టరీలు సరిగా పనిచేయడం లేదనీ, ఉత్పత్తి తగ్గినదనీ ఆయనన్నారు.

శ్రీమతి కుసుం గజపతి రాజు (సో) రాష్ట్రంలో పరిశ్రమలు పనిచేసే విధానంపై విచారణ జరపడానికి కమిటీని నియమించాలనీ, లోగడ నియమించబడిన కమిటీల నివేదికల్ని సభముందుంచాలనీ అన్నారు.

శ్రీ పి. సత్యనారాయణ (కమ్యూ) రాష్ట్రంలో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలని పరిశ్రమల శాఖ ప్రత్యేక మంత్రి క్రింద ఉండాలనీ అన్నారు.

శ్రీ మతి ఎల్లా ప్రగడ సీతాకుమారి (కాం) శ్రీ తేతల లక్ష్మీనారాయణరెడ్డి (కాం), శ్రీ జనార్ధనరెడ్డి (కాం) కూడా ఉదయం జరిగిన చర్చలో పాల్గొన్నారు.

ప్రేమను నిరాకరించిన యువతి హత్య

బొంబాయి, జులై 26

జాబూకరం అనే యువకుడు తనను వివాహం చేసుకొనడానికి నిరాకరించిన లలిత అనే 22 సంవత్సరాల కన్యను హత్యచేసి పరారి అయినాడు.

లామింగ్టన్ రోడ్‌లోని ఒక భవనంలో ఉంటున్న జాబుకరం అదే భవనంలో నివశిస్తున్న లలితను ప్రేమిస్తూ వచ్చాడు. కాని ఆమె అతని ప్రేమను నిరాకరించేది. తనను వివాహం చేసుకోవడానికి ఆమె నిరాకరించడంతో కత్తితో మూడుసార్లు పొడిచాడు ఆ పోట్లకు ఆమె మరణించినది. కదం ఆ హత్యచేసిన తరువాత ఎవరికీ కనబడకుండా పరారి అయినాడు.

పోర్టర్ పనికి మెట్రిక్యులేట్లు

సంగ్లి, జులై 26

సదరన్ రైల్వే హుబ్లి డివిజన్ యిటీవల ప్రకటించిన 100 పోర్టర్ల ఉద్యోగాలకు వచ్చిన 4,000 దరఖాస్తులలో అనేక మంది మెట్రిక్యులేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లు ఉన్నారు.

అందు 800 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు పిలవబడినారు.

కొత్త టీకాల మందు

బాల పక్షవాతాన్ని పూర్తిగా నివారించవచ్చునట

జనీవా, జులై 26

కొత్త "సజీవ వైరస్" టీకాల మందును ఉపయోగించి బాలపక్షవాత వ్యాధిని సమూలంగా నిర్మూలించటం సాధ్య పడవచ్చునని 12 దేశాల బాల పక్షవాతనిపుణులబృందం భావిస్తున్నది

డాక్టర్ యోనాస్ ఎ. సాక్ తయారు చేసిన నిర్జీవ వైరస్- టీకాల మందుతో ఇటువంటి ఫలితం సాధ్యం కాదని ఈ బృందంవారు తెలుపుతున్నారు.

ఈ బృందాన్ని సమితి ఆరోగ్యసంస్థ సమావేశ పరిచింది. ఈ సజీవ వైరస్ మందునుఇంజక్షన్ ద్వారాగాకనోటితో కడుపులోకి పుచ్చుకొనవచ్చునట. దీనిని పెద్ద ఎత్తున వాడి చూడటం వెంటనే ప్రారంభించాలని వీరు కోరారు.

"ప్రస్తుతం గల వాక్సిన్‌కు ఈకొత్త ఔషధం ఒక అదనపు చేరిక భాగలదు. సాధ్యమైతే దానిస్థానాన్నిఇదిపూర్తిగా ఆక్రమించగలదు" అని నిపుణులు అన్నారు.

ఈ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యాన జరిగినసమావేశంలో పాల్గొన్నవారిలో ఇజ్రేల్, ఆస్ట్రేలియా, బ్రిటన్, స్వీడన్, దక్షిణాఫ్రికా, మలయా, జపాన్, ఫ్రాన్సు, కెనడా, పోలెండు, అమెరికా, రష్యా దేశాల నిపుణులు ఉన్నారు.

చీమలపాడులో బెబ్బులి బీభత్సం

అసెంబ్లీలో విరామ తీర్మానం

హైద్రాబాద్, జులై 26

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా చీమలపాడు గ్రామంలో బెబ్బులుల బీభత్సం గురించి శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి-డి-ఎఫ్) నేడు రాష్ట్ర శాసనసభలో ఒక విరామ తీర్మానాన్ని ప్రతిపాదించ గోరారు. కాని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు దానిని తోసివేశారు.

చీమలపాడు గ్రామంలో ఒక బెబ్బులి యిటీవల ఒక లంబాడీ వానిని చంపివేసినదనీ, యింకా పశునష్టం, అస్తినష్టం జరిగిందనీ, అందువలనవాటి బారినుండి రక్షించుకోడానికి కోయ ప్రజలు తుపాకుల్ని కలిగిఉండడానికి అనుమతించాలనీ శ్రీ నరసింగరావు తన తీర్మానంలో కోరారు.

విచిత్ర యాత్ర

పెమియా అలాస్కా, జులై 26

నేలమీద-సముద్రంపైన అతివిచిత్ర యాత్రను సాగిస్తున్న ఇద్దరు సాహసికులు తమ యాత్రలో రెండవ భాగాన్ని పూర్తిచేయడానికి గాను ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళారు.

ఈ యువకులిద్దరిలో ఒకడు ఆస్ట్రేలియా దేశీయుడు, మరొకడు అమెరికా దేశీయుడు. బెన్ కార్లిన్ (ఆస్ట్రేలియా) బాయిడ్ డెమెంటె(ఫోనిక్స్ ఆరిజోనా) నేలమీద నీటిపైన కూడా ప్రయాణంచేసే ఒక జీపులో జపాన్ నుంచి పసిఫిక్ మహా సముద్రాన్ని 26 రోజులలో దాటి జులై 7వ తేదీన పెమియా వచ్చారు. వారు తమ జీపులో తరువాత మలీ అయిన అడక్ దీవికి వెడుతున్నారు. ఈ దీవి ఇక్కడికి దూరాన 350 మైళ్ళ దూరాన వుంది.

ఆకలికి బాలుని మృతి

అలహాబాద్, జులై 26

అజంగర్ జిల్లా జిలి గ్రామంలో 7 సంవత్సరాల హరిజన బాలుడుఆకలి బాధకు తట్టుకోలేక చనిపోయాడు. ఆ బాలుని యింటిలో మహువా ఆకులు తప్పించి తినడానికి మరేమీలేక పోవడాన్ని అక్కడకు పరిశీలనకై వచ్చిన తహసీల్దార్ కనుగొన్నాడు. [illegible] శాఖలో [illegible] పరిశీలనలు [illegible]

రాష్ట్రంలో సిమెంటు కొరత పరిస్థితి

శాసనసభలో సభ్యుల ప్రశ్నలకు జవాబిస్తూ ముఖ్యమంత్రి వివరణ

(మా అసెంబ్లీ విలేఖరి)

హైద్రాబాదు, జులై 26

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ మార్కెట్‌లో సిమెంట్ కొరత పరిస్థితి ప్రభుత్వానికి తెలుసునన్నారు. అయితే అధికధర విషయమై ప్రజల నుండి ప్రత్యేకమైన ఆరోపణలేవీ ఇటీవల ప్రభుత్వానికి చేరలేదన్నారు. 1957 లో తొలి మూడు నెలలకు కొంత మొత్తం సిమెంట్‌ను వెంటనే కేటాయించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు మామూలు నిర్మాణాలలో సున్నాన్ని కూడ వాడుతూ సిమెంట్ ఉపయోగాన్ని తగ్గించుకోవలసిందిగా వివిధ శాఖాధిపతులు కోరబడినారని ఆయన న్నారు. సిమెంటు ధర, పంపిణీ విషయమై కంట్రోలును విధించడానికిఅవసరమైన చర్యలు గైకొనబడుతున్నవి.

జాతీయాభివృద్ధి కౌన్సిల్

జాతీయాభివృద్ధి కౌన్సిల్ స్థాయీ సంఘంలో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం విషయమై శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానమిస్తూ ప్లానింగ్ కమిషన్ సభ్యులూ, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, బొంబాయి, మద్రాసు, మైసూరు, హైద్రాబాద్, తిరువాన్కూర్-కొచ్చిన్, రాజస్థాన్ ముఖ్యమంత్రులతో 1954 లో నెలకొల్పబడిందన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణం, కొత్త ప్రభుత్వాల ఏర్పాటు దృష్ట్యా ఈ స్థాయీ సంఘాన్ని పునర్నిర్మించాలని ప్లానింగ్ కమిషన్ ఉద్దేశిస్తున్నది.

ఒక సభ్యుడు: ఆంధ్ర ముఖ్యమంత్రికి ఆ సంఘంలో ఎందుకు సభ్యత్వం యివ్వలేదు?

శ్రీ వి. బి. రాజు: అప్పటి పరిస్థితులేమిటో యిప్పుడు చెప్పడం సాధ్యం కాదు.

మరో సభ్యుడు: ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయినా అందు సభ్యత్వాన్ని పొందేటట్లు కేంద్రాన్ని కోరతారా?

శ్రీ రాజు: ఆ సభ్యత్వం దరఖాస్తులతో వచ్చే ఉద్యోగం కాదు (నవ్వులు)

ప్లానింగ్ సలహా సంఘాలు

శ్రీ వి. బి. రాజు శ్రీ నాగిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుతం ఆంధ్రలోనూ, తెలంగాణలోనూ ప్రత్యేకంగా పనిచేస్తున్న ప్లానింగ్ సలహా సంఘాల్ని విలీనం చేసే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

రాష్ట్రంలో 27 గురు జిల్లా వ్యవసాయ అధికారులు, 264 వ్యవసాయ డిమాన్స్ ట్రేటర్లు పనిచేస్తున్నారని వ్యవసాయ మంత్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి శ్రీ ఎస్. శిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకుజవాబిస్తూ ఒక మునిసిపాలిటీ నుండి మరో మునిసిపాలిటీకిఒకమునిసిపల్ ఉద్యోగిని లేక సేవకుని ట్రాన్సుఫర్ చేసే అధికారం స్థానిక పరిపాలన ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఉన్నదని అన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజు శ్రీ వి.విశ్వేశ్వరరావుఅడిగినప్రశ్నకు జవాబిస్తూ 1956-57 లో ఆంధ్రలో రు. 30,92,349 లు, తెలంగాణలో రు. 5,46,757 లు కేంద్ర గ్రాంటులు స్థానిక అభివృద్ధి పనులకు ఖర్చు చేయబడిందని అన్నారు. బిల్ పై ఉంచబడిన ఒక ప్రకటన ప్రకారం 1957-58 లో ఆంధ్రకు రు. 21,03,680 తెలంగాణలో రు. 13,56,320 కేంద్ర గ్రాంటు చేసిందని ఆయనన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ పి. వి. రాజేశ్వరరావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ 1956 నవంబర్ 1 తరువాత మంజూరైన సానిక అభివృద్ధి వర్క్సు కార్యక్రమాలకు 37 న్నర శతి ర

నేటి వ్యాపారపరిస్థితులు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రేట్లు)
హైదరాబాద్, 26-7-57

120 శేర్ల వల్లా ఒక్కంటికి

దొడ్డురకాలు	54-0 0	57 0-0
సంబల్లు కొ॥	58 0 0	63 0 0
సాంబల్లు కొ॥	66 0 0	69 0 0
నూకలు	39 0-0	41 0-0
వరంగల్ సా॥కొ॥	70 0-0	72 8 0
కందులు పెద్దవి	45-0-0	45-8 0
కందులు చిన్నవి	42-0-0	43-0 0
మినుములు	59-4-0	60-0 0
సెనగలు		
బెల్లం	38 0-0	43-0 0
తెల్లజొన్నలు	47-0 0	52 8-0
పచ్చజొన్నలు		46 0 0
మిరపకాయలు	110-0-0	155 0-0
పసుపు	40-0-0	46-0 0
పెసర్లు		
ఉల్లిగడ్డ కొత్తది	33-0-0	34-0 0
చింతపండు కొత్తది	28-0 0	40-0-0
తెల్లనువ్వులు	110-0-0	117 0-0
బోరక్ శక్కర (నం॥ 13)	107-0 0	
పెద్దకందిపప్పు		64-0-0
చిన్నకందిపప్పు	59-0-0	60-0 0
పెసరపప్పు		54 0-0
పెసరపప్పు	64 0 0	68-0-0
మినుపపప్పు	92-0-0	94-0 0
అంకపిండి	53 0 0	54-0 0
శనగలపిండి		29-0 0
అరుదాలు		

12 శేర్ల మణుము

బియ్యం	1 8 0	2 0 0
రాయల్లిగడ్డ	4 0-0	6 0-0
వల్కునూని		17 0-0
ఆలుగడ్డ	5 8 0	5-10-0

40 శేర్ల మణుము

నెయ్యి	120 0-0	145 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు
సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం
హైదరాబాదు, జులై 25

బంగారం	107-0-0
చీపురు	107-8-0
నవరసు	71-8-0
వెండి 100 తు. కి.	180 0 0
చిల్లర	1-13-1

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

ఆదివారం, జులై 28

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) కార్యక్రమ వివరణ 7 00 తె-వా. 7-15 కర్ణాటక సంగీత పాఠం 7.30 గీతావళి: పి. విశ్వనాథం 7-45 కం-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 మహమ్మద్ బేగ్: ఘజల్ 9-00 ఆహోబిలస్వామి-పిల్లల కార్యక్రమము (ఉర్దూ) 9-45 నేటి విశేష కార్యక్రమం (ఉర్దూ) 10-15 ప్రణాళిక ప్రగతి నివేదిక 10-20 గీతావళి: పి. విశ్వనాథం 10-30 సింగరాజు సూర్యనారాయణరాజు 11 00 మంచాల జగన్నాథరావు: వీణ హిందూస్థానీ సంగీతం 11.30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఫిల్మ్ సంగీతం (రి), 12-50 మ॥ వా, 1-00 మధ్యాహ్నపు కార్యక్రమము 1-45 వేణువు (రి), 1 50 తె-వా, 2-00 ఈ వారపు విద్యార్థుల కార్యక్రమముల సమీక్ష 2 15 బాలవిహారం విశేష కార్యక్రమము నిర్వహణ- న్యాయపతి రాఘవరావు, న్యాయపతి కామేశ్వరి రంజు రంజు పిల్లలూరి బృందగానం స్వర్గములో రేడియో రూపకము అనాడు మేము మాదే సభ్యుల జ్ఞాపకాలు తమ పాలగుత్తి రూపకం 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 మహమ్మద్ బేగ్: ఘజల్ 5-45 ఎల్. రాయన్న: క్లారినెట్ 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామ సీమ భక్త ప్రహ్లాద నాటకం ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె వా, 7-15 గ్రామ సీమ భక్త ప్రహ్లాద నాటకం 7 30 మంచాల జగన్నాథరావు: వీణ హిందూస్థానీ సంగీతం 8 30 ఢిల్లీనుండి రిలే 8-45 సుగమ్ సంగీత్ (ఎ.రి), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగం సంగీత్ లోక్‌సంగీత్ (ఢిల్లీనుండిరిలే) 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6 30 సుప్రభాతం (ఎ.రి), అపరాధముల- లతాంగి (ఆది) 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (ఎ.రి) చింతా రాధాకృష్ణమూర్తి, బృందం 7-00 తె-వా: 7 15 సంగీత శిక్షణ 7-30 వింజమూరి వరదరాజ అయ్యంగార్ (ఎ.రి), నెరనమ్మి-కాపడ (ఆది) పవనాత్మజ-నాట (ఝంప) సాంకేత నగరనాథ-హరి కాంభోజి(రూపకం) 8 00 ఆం-వా, 8 15 హిం-వా, 8-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము స్వీయ కవిత మోదర్ల రామకృష్ణయ్య వేద పఠనము నిట్టల భోగరాజావధాని 8.45 ప్రసారసమాప్తి.

మ॥ 1 00 ఎ ఐ ఆర్ వాద్యగోష్ఠి (మద్రాస్ నుండి రిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ (రి), వినాయకరావ్ పట్వర్ధన్ డి. వి. పలుస్కర్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (ఎ.రి). 2-15 బాల విహారం (హైదరాబాద్ నుండి రిలే) 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 ఎమ్. గోపాలాచారి పార్వతీ పతిః- హంసధ్వని (ఆది) దీక్షితర్ ఎందుదాగినాడో-తోడి (చాపు) త్యాగరాజ తొలి నేను చేయు-కోకిలధ్వని (ఆది) త్యాగరాజ 6-00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామ స్థల కార్యక్రమము భక్త ప్రహ్లాద నాటకం నిర్వహణ: రామనగర నాటకసభ ప్రకటనలు, ధరలు, వాతావరణము 7 00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము భక్త ప్రహ్లాద నాటకం 7-30 గీతావళి: బి. రవీంద్రనాథ్ 7-45 సివిల్ సర్జన్ కానుస్థా నాటిక(హిందీ) రచన:ముకుంద్ పాధ్యాయ్ 8 00 ఎమ్ గోపాలాచారి ఇంతనుచు వర్ణింప-గుంటక్రియ (ఆది) త్యాగరాజ దుర్మార్గ దరాభములరంజని (రూపకం) త్యాగరాజ ఎంత నినే వర్ణింతును సుఖారి (రూపకం) త్యాగరాజ 8 30 ఢిల్లీనుండి రిలే 8-45 నాపై ప్రభావాన్ని చేసిన పుస్తకాలు: శ్రీనివాస శాస్త్రి ప్రవచనం 9 00 ఆం-వా, 9-15 సుగమ్ సంగీత్ బి. రవీంద్రనాథ్ 9-30 గీతావళి: లోక్‌సంగీత్, (ఢిల్లీనుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

క్రిందటి 56 సం॥ నుంచి ప్రఖ్యాతిచెంది 1918 ఇన్‌ఫ్లుయెంజా ఎపిడెమిక్ రోజులలో వేలమంది ప్రజలచే ఉపయోగించబడినది.
వాడండి.
కార్నిక్ ఎగ్ మిక్చర్
ఇన్‌ఫ్లుయెంజా జ్వరము కొరకు మీ కెమిస్టుల నుండి నేడే ఒక సీసా కొనండి.
తయారు చేయువారు:
కార్నిక్ బ్రదర్స్ బాంబె-4.

నేటిరాత్రి నేటిరాత్రి
హేమలత పిక్చర్స్
'బసంత పంచమి'
నటవర్గము:- నిరూపరాయ్, అనంత్‌కుమార్, జీవన్, ఎస్. ఎన్. త్రిపాఠి, యశోధరాఖట్జు, నిరంజన్‌శర్మ, కుమ్‌కుమ్.
నిర్మాత, దర్శకుడు: జయంత్ దేశాయ్.
సంగీతము: ఎస్. ఎన్. త్రిపాఠి.
నేడు 3-30 గం॥ చూడండి.
ప్యారడైజ్
సికింద్రాబాదు, (ఎయిర్ కండిషన్డు)
సికింద్రాబాదు పిక్చర్ సర్క్యూట్ రిలీజ్,
(Trupix)

7 వ మహత్తర వారము
దినేశ్ ఫిలిమ్స్ సమర్పించు
అమర్‌సింగ్ రాథోడ్
తా॥ నిరూపరాయ్, జైరాజ్, రమేశ్‌సిన్హా, యశోధాఖట్జు,
రాయల్ హాయిదరాబాదు
క్రిష్ణా & చిత్రా
హాయిదరాబాదు సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30 9-30 గం॥
(TruPix) జగత్ పిక్చర్స్ రిలీజ్.



ప్రపంచంలోకెల్లా పెద్దదైన రేడియో టెలిస్కోప్ ఇంగ్లండ్‌లోని చెషైర్‌లోగల జోడ్రెల్ బ్యాంక్‌వద్ద పని ప్రారంభించినది. 1952 లో దీని నిర్మాణం ప్రారంభమైనది.

అంతర్జాతీయ భూభౌతిక సంవత్సరం

ప్రముఖ పరిశోధక కేంద్రం

లాగోస్, జూలై 26

ఆయా సోవరణం(ఆయా సోస్ఫెరిక్) పరిశోధనలకు గాను ఇబాదాన్ విశ్వకళా పరిషత్తులో ఏర్పాటు చేయతలపెట్టిన 56,000 డాలర్ల పరిశోధక కేంద్రం కాను న్వెల్టులోని పరిశోధన కేంద్రాలలో కల్లా బహుశా ప్రముఖమైనది కాగలదని అంతర్జాతీయ భూ భౌతిక సంవత్సరపు నైజీరియన్ కమిటీవారు ప్రకటించారు.

కమిటీవారు ప్రకటించిన ప్రధాన అభివృద్ధి నివేదికలో ఈ విధంగా పేర్కొనగానం చేయబడింది. అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర పరిశీలనలలో పాల్గొనడానికిగాను నైజీరియా ఫెడరల్ ప్రభుత్వం 24,400 డాలర్లు మంజూరు చేసింది. భూ ఆయస్కాంత క్షేత్రాన్ని, ఉపరి వాయుమండల ఆయానోవరణ ప్రదేశాలను ఒక సంవత్సరం పాటు విస్తృతంగా పరిశీలన జరపడానికిగాను విశ్వకళా పరిషత్తు కళాశాలవారు పథకం తయారు చేయుచున్నారు. నైజీరియా జాతీయ వాతావరణశాస్త్రవారు, విశ్వకళా పరిషత్తు కళాశాలవారు, నైజీరియా కళాశాస్త్ర సాంకేతిక జ్ఞాన కళాశాలవారి సహకారంతో కృషి చేస్తున్నారని అభివృద్ధి నివేదిక తెల్లడిస్తున్నది.

వైద్యపరిశోధనా వ్యాసరచన పోటీ

1957 లో నాలుగు బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 26

1956 వ సంవత్సరం జనవరినుంచి డిసెంబరులోగా భారత దేశంలోని పరిశోధకులచే ప్రచురింపబడిన వైద్య పరిశోధనా వ్యాసాలలో ఉత్తమమైన నాలుగింటికి నాలుగు జూనియర్ బహుమానాలను 1957 వ సంవత్సరంలో యివ్వబడగలవని కల్నల్ అమీర్ చంద్ ధర్మనిధి తరఫున భారత వైద్య పరిశోధన సంస్థ ఒక ప్రకటన చేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది:

ఒక్కొక్క బహుమతి విలువ 300 రూపాయలు. ఈ బహుమతులు "శకుంతలా అమీర్ చంద్ బహుమతులు" అని పిలవబడతాయి. వైద్య పట్టభద్రులు, తదితర పట్టభద్రులు యీ వ్యాస రచన పోటీకి అర్హులు అయితే వారికి పట్టభద్రులైన తేదీ నుంచి 10 సంవత్సరాల అనుభవం వుండాలి.

ఈ బహుమతులు ప్రతి సంవత్సరం అఖిలభారత స్థాయిలో వైద్యశాస్త్ర పరిశోధనలతోనూ వైద్య విజ్ఞానానికి సంబంధించిన అన్ని విషయాలకు సంబంధించిన పరిశోధనా వ్యాసాలలో ఉత్తమమైన వాటికి యివ్వబడుతున్నాయి.

చికిత్సా విధాన పరిశోధనలంటే, వ్యాధి కారణాలు, వ్యాధి నిరోధం, కిటిత్సలు, ఆస్పత్రులలో రోగుల పరిశీలన, అంటువ్యాధులు, సాంఘిక వైద్యం మొదలైనవి చేరి వున్నాయి.

బహుమతి ప్రదానానికి అభ్యర్థుల నిర్ణయానికి ఒక ప్రత్యేక సెలెక్షను బోర్డు వున్నది. ఈ పోటీకి పంపే పరిశోధనా వ్యాసాలు భారత వైద్య పరిశోధన సంస్థకు 1957 ఆగస్టు ఒకటవ తేదీలోగా పంపాలి.

1957 నంబరు- డిసెంబరులో లక్నోలో జరుగనున్న భారతవైద్య పరిశోధన సంస్థ శాఖాక వైజ్ఞానిక సలహా సంఘాల సమావేశాలలో ఫలితాలు ప్రకటింపబడతాయి. ...—

సింహళంలో భాషా సమస్య పరిష్కారం

ప్రధానికీ, తమిళ ప్రతినిధులకూ మధ్య రాజీ ఒప్పందం

కొలంబో, జూలై 26

సింహళ ప్రధాని బండారు నాయకే తమిళ ఫెడరల్ పార్టీ నాయకులతో చేసుకొన్న రాజీ ఒప్పందంతో సింహళంలోని తమిళ భాషా సమస్యకు పరిష్కారం తీర్పడింది.

దీనితో ఆగస్టు 20 కి తమిళ పార్టీ ప్రారంభించ నుద్దేశించిన ఉద్యమం ఉప సంహరింపుకోబడుతుంది.

సింహళంలోని జాతీయ మైనారిటీ భాషగా తమిళాన్ని గుర్తించేటట్లు ప్రభుత్వ ప్రాంతీయ కౌన్సిల్ బిల్లులో అవకాశం కల్పించ బడాలని ఉభయపక్షాలు అంగీకరించినవి. సింహళీ భాష అధికారభాష అని అంగీకరిస్తూ తమిళులు ఎక్కువగాగల ఉత్తర, తూర్పు ప్రాంతాలలో పరిపాలనా పనులకు తమిళాన్ని వినియోగించడానికి వారు సమ్మతించారు. భారతీయులకు సింహళీ పౌరసత్వత్వ ప్రశ్నల్ని కొంటగా పరిష్కరించాలని తమిళ పార్టీ ప్రతినిధులు అభ్యర్థించగా ఆ సమస్యను పరిశీలిస్తానని ప్రధాని హామీ యిచ్చారు.

ఉద్యోగ వార్తలు

హైదరాబాద్, జులై 26

హోంశాఖ:—

శ్రీ నోబుల్ సుందరరావ విశ్వాసం, చిత్తూరు జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించబడినారు.

శ్రీ పి. సూర్యనారాయణ, విశాఖ పట్నం జిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించబడినారు.

పరిశ్రమల శాఖ:-

గనులు భూగర్భ శాస్త్ర శాఖ సూపర్‌వైజరు శ్రీ యస్ పాల్ రాయ్ అసిస్టెంట్ డైరెక్టరు-జియాలోజి-గా శ్రీ ఎస్. ఆర్. శర్మ స్థానే తాత్కాలికంగా ప్రమోటు చేయబడినారు. శ్రీ శర్మకు 1956 నవంబరు 1 నుంచి సెలవు మంజూరైనది. శ్రీ యస్‌పాల్ రాయ్, అసిస్టెంట్ డైరెక్టరుగా శ్రీ శర్మ సెలవునుంచి వచ్చే వరకు గానీ లేదా 1957 డిసెంబరు 1 వ వరకు గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఉద్యోగాన్ని కొనసాగిస్తారు.

రెవెన్యూ శాఖ:-

కడప జిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ యు. వేంకటేశ్వర్లుకు 1957 జూలై 15 నుంచి 4 నెలల సెలవు సగటు జీతంపై మంజూరైనది.

హైదరాబాదు, సికింద్రాబాదుల లోని ముద్రణాలయాలతోనూ, హైదరాబాదులోని సాదరు శాఖలోను ఉన్న నిలువలను పరిశీలించే నిమిత్తం శ్రీ జి. గోపాలం 1957 మే 15 నుంచి ఆరు వారాల వరకు నిలువల పరిశీలనాధికారిగా నియమించబడినారు. ఆయన ఉద్యోగ గడువు.

బనగానిపల్లి అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. మాధవరావు శ్రీ సుశీల కుమార్, ఐ. పి. ఎస్. చే రిలీవు చేయబడిన తరువాత ఆదోని అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ ఎస్. ఎ. హఫ్ స్థానంలో పనిచేస్తారు. శ్రీ హఫ్ రివర్టు చేయబడినారు. చిత్తూరు అఫీషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. రాజగోపాల్ రావు, శ్రీ ఎ. వి. థామస్, ఐ. పి. ఎస్. చే రిలీవు చేయబడిన తర్వాత విజయనగరం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ కె. భీమశంకరరావు స్థానంలో పనిచేస్తారు. శ్రీ భీమశంకరరావు రివర్టు చేయబడినారు.

నర్సాపురం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. మునిస్వామి, శ్రీ పి. వి. రంగయ్య నాయుడుచే రిలీవు చేయబడిన తరువాత కరీంనగరం జిల్లా జగిత్యాల డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ గౌస్ మొహ్మద్ ఖాన్ స్థానంలో పనిచేస్తారు. శ్రీ ఖాన్ రివర్టు చేయబడినారు.

లస్థానిక పరిపాలనాశాఖ:—

శ్రీ ఎస్. పి. రంగనాయకులు నాయుడు చీరాల మునిసిపాలిటీ కమీషనరుగానూ ప్రత్యేకాధికారిగానూ శ్రీ ఎస్. సీతారామయ్య స్థానంలో నియమించబడినారు. శ్రీ సీతారామయ్య 1957 జూలై 15నుంచి రిటైరయినారు.

సాంఘిక, సంక్షేమం కార్మిక శాఖ:-

శ్రీ ఎన్. యాగంటి, ఐ. ఎ. ఎస్. 1957 జూలై 8 వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరుగా శ్రీ హెచ్. సాంబమూర్తి ఐ. ఎ. ఎస్. నుంచి ఛార్జీ పుచ్చుకున్నారు శ్రీ సాంబమూర్తి ఉద్యోగ సేవలు కేంద్ర ప్రభుత్వ పరం చేయబడినవి.

ఆరోగ్య శాఖ:—

తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉమన్ అసిస్టెంట్ సర్జన్ డా॥ మిస్. వి. సావిత్రమ్మ, ఎం. బి. బి. ఎస్. బదిలీ చేయబడి విజయపురిలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడివైపు ఆసుపత్రిలో ఉమన్ అసిస్టెంట్ సర్జన్‌గా డా॥ శ్రీమతి ఎల్. కె. డేవిడ్ స్థానంలో నియమించబడినారు. డా॥ శ్రీమతి డేవిడ్ బదిలీ చేయబడినారు.

నెల్లూరులోని ప్రభుత్వ సంక్షేమనిధి అసిస్టెంట్ సర్జన్ డా॥ శ్రీమతి కె. విమలాబాయి ఎం. బి. బి. ఎస్. బదిలీ చేయబడి తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉమన్ అసిస్టెంటు సర్జనుగా నియమించబడినారు.

పోలీసు శాఖ:-

గుంటూరు అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. హెచ్. మల్లికార్జునరావు, తెనాలి అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. వి. వెంకట సుబ్రహ్మణ్యం ఐ. పి. ఎస్. చే రిలీవు చేయబడిన తరువాత పెద్దాపురం అఫిషియేటింగ్ డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటుగా శ్రీ వై. హరిసింగ్ స్థానంలో పనిచేస్తారు. శ్రీ హరిసింగ్ సెలవు కొరకు దరఖాస్తు పెట్టారు.

1957 జూలై 26 నుంచి మరో ఆరు వారాలపాటు పొడిగించ బడినది.

నూజివీడు అదనపు సహాయ పరిష్కరణాధికారి శ్రీ బి. భూషణం ఆ ఉద్యోగం రద్దుచేయబడిన తర్వాత నూజివీడు సహాయ పరిష్కరణాధికారిగా ఎల్. సుబ్బయ్య స్థానంలో నియమించ బడినారు. శ్రీ ఎల్. సుబ్బయ్య ఏలూరు సహాయ పరిష్కరణాధికారిగా నియమించ బడినారు.

వ్యవసాయ శాఖ:—

కడప సహాయవ్యవసాయ ఇంజనీరు తనిఖీ— శ్రీ టి. పి. బాలసుబ్రహ్మణ్యం సెలవునుంచి వచ్చిన తరువాత 1957 జూలై 1 నుంచి అదే ఉద్యోగంలో తిరిగి ప్రవేశించారు.

రెవెన్యూబోర్డు:-

1957 జూలై 28 నుంచి 10 రోజుల వరకు తనకు మంజూరు చేయబడిన సెలవును వాడుకున్న తర్వాత శ్రీ సి. హెచ్. రామస్వామిశాస్త్రి కాకినాడ వాణిజ్య సుంకముల అధికారిగా తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు.

1957 జులై 6 నుంచి 10 రోజుల వరకు తనకు మంజూరు చేయబడిన సెలవును వాడుకున్న తరువాత శ్రీ వి. అహ్మద్ హుసేన్ మహబూబ్ నగరం వాణిజ్య సుంకముల అధికారిగా తిరిగి ఉద్యోగంలో ప్రవేశించారు.—

భార్యకు భరణం యివ్వడం కంటె జైలు శిక్షకు సమ్మతి

అహ్మదాబాద్, జులై 26

తననుండి విడిపోయిన భార్యకు 9 మాసాల భరణం (రు. 270) యివ్వడంకంటె 9 మాసాల జైలు శిక్షను అనుభవించడానికే అహ్మదాబాద్ కార్మికుడొకడు నిర్ణయించుకొన్నాడు.

హరిజీవన్‌దాస్ బీచర్‌దాస్ అనే ఈ కార్మికునికి నెలకు రు. 150 జీతం వస్తుంది. తనకు భరణం యివ్వలేదని భార్య పిటిషన్ పెట్టుకోగా దానినివ్వడానికి అతడు నిరాకరించినందున మేజిస్ట్రేట్ 9 మాసాల శిక్షను విధించారు.

హెచ్చరిక

రెడ్ రెడ్డి రఘుపతిరెడ్డి పేర యివ్వబడిన హైదరాబాదు స్టేటు బ్యాంకు, హైదరాబాదు (దక్కన్) యొక్క (సర్టిఫికెట్ల నంబర్లు 6/143-155- షేర్ల నంబర్లు 27862 నుండి 27911 వరకు) 50 షేర్లకు సంబంధించిన షేరు సర్టిఫికెట్లు పోయినవి గాన నోటీసు యివ్వడమైనది. స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు ఆర్డినెన్సు 1956 మరియు హైదరాబాదు స్టేటుబ్యాంకు (కమ్ పెన్సేషన్)రూల్సు 1956 ప్రకారము రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారివ్వవలసిన కమ్ పెన్సేషనుకుగాను పైషేర్ల సొంతదారులు యీ క్రింది పేరుగల వారిచే దరఖాస్తు పెట్టుకొనబడినది. ఇందు విషయములో అందరికి తెలియ జేయడమేమనగా, ఇతరు లెవ్వరికిని పైషేర్లకు సంబంధించిన కమ్ పెన్సేషనుకుగాను ఎటువంటి హక్కు లేదనియు, మరియు పైషేరు సర్టిఫికెట్ల విషయములో ఇతరులు మరి ఎవ్వరుకూడా ఎటువంటి సంబంధము కలుగజేసుకొనగూడదని యిందుతో హెచ్చరించడమైనది.

ఆర్. రఘుపతిరెడ్డి.

గొప్ప వేలం
మూసివేయబడిన హైక్లాస్ హోటల్ యొక్క బోర్డింగ్, లాడ్జింగ్ మరియు బేకరీకి పనికివచ్చు పూర్తి సామాను.
మరియు ఫర్నిచర్, క్రాకరి, కట్లరి గాజుసామాను ఇ. పి. వేర్, టింట్లు, సామనియాలు, నిర్మాణమునకు పనికివచ్చు వస్తువులు 1957 జులై 28 వ తేది ఆదివారం ఉదయం 10-0 గం॥ వేలం వేయబడును.
వస్తువులు జులై 27 తేది ఉ॥ 9-0 నుండి రాత్రి 9-0 గం॥ వరకు తనిఖీచేసుకోవచ్చును.
జె. మూసా అండ్ సన్స్
గవర్నమెంట్ & పబ్లిక్ అక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్ (ద)
పోన్ నెం. 5111

సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్.
టెండర్ నోటీస్
ఈ క్రింది పనులు నిర్వహించుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్, లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు హైదరాబాదు మరియు డిస్ట్రిక్టు వాటర్ సప్లయ్ హైదరాబాదు వారు సికింద్రాబాదు మున్సిపల్ కార్పొరేషనులో రిజిష్టర్ అయియున్న కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం
1.	మహాత్మాగాంధీరోడ్ తూర్పుకు, మినిస్టరీ రోడ్ పడమరకు మధ్యయున్న ప్రదేశములో 6" కొలతగల అండర్‌గ్రౌండ్ మురికి కాలువలు వేయుట.	23711-0-0
2.	బూర్దిగడ్డవద్ద పై భాగము మూయనట్టి కాలువ వేయుటకు.	6558-12-0

టెండరు ఫారములు డబ్బు చెల్లించిన ఈ కార్యాలయము నుండి పొందవచ్చును.
కంట్రాక్టుకు సంబంధించిన ప్లానుల వివరముగల స్పెసిఫికేషనులు, పరుతులు మున్నగునవి పనివేళలయందు ఆఫీసులో చూడవచ్చును.
టెండర్లు 5-8-1957 సా॥ 1-0 గం॥ వరకు సిటీ ఇంజనీయర్‌కు అందజేయవలెను. మరియు అదేరోజు సా॥ 2-30 గం॥ టెండర్లు తెరువబడును.
కమీషనర్
సికింద్రాబాదు, మున్సిపల్ కార్పొరేషన్

ప్రజల కోరికపై పొడిగింప బడినది.
23 వ మహత్తర వారము
అంజలీ పిక్చర్స్ సువర్ణ సుందరి
(తెలుగు)

ఛమియా రిలీజ్.
తారలు: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన.
సంగీతం: ఆదినారాయణరావు: దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
రాజేశ్వర్ సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 2-30 6-0 9-30 గం॥
రాజరాజేశ్వరి, వరంగల్ — ప్రభాత్, నిజామాబాద్ — ప్రభాత్ ఫిమ్మం.

నేటిరాత్రి నేటిరాత్రి
ఒడలు పులకింపజేయు కత్తి యుద్ధములు గల రసవత్తరమైన చిత్రమని పొగడబడినది.
పి. ఎస్. ఫిలిమ్స్ వారి
"సమందర్"

తారలు: ప్రేమ్‌నాథ్, బినారాయ్, హీరాలాల్, రాజేందర్ సుందర్, ఉల్హాస్, నిమి.
సంగీతం: మదన్‌మోహన్ లిరిక్స్. రాజేంద్ర కిషన్.
లిబర్టి స్టేట్
హైదరాబాదు. హైదరాబాదు.
నేడు 3 ఆటలు: 3-30. 6-0, 9-30 గం॥
జాగృతి పిక్చర్స్ రిలీజ్.

మహబూబ్ నగర్ జిల్లాలో

పి. ఎస్. పి. క్షీణత

సోషలిస్టు పార్టీలో చేరిపోవ జిల్లా కమిటీ నిర్ణయం

మహబూబునగర్, జులై 25

మహబూబునగర్ ప్రజా సోషలిస్టు పార్టీ జిల్లా కమిటీ ఎమ్. రామ్‌రెడ్డి అధ్యక్షతన రెండు రోజుల పాటు సమావేశమై మాధవరెడ్డి మరియు ఆదిలాబాద్ జిల్లా పి. ఎస్. పి. కమిటీ సభ్యులు మూక ఉమ్మడిగా పార్టీకి రాజీనామా ఇచ్చి సోషలిస్టు పార్టీలో చేరడంవల్ల ఏర్పడిన పరిస్థితిని చర్చించినది.

మహబూబునగర్ జిల్లా పార్టీ భవిష్యత్తును గూర్చి సుదీర్ఘ చర్చలు జరుపబడిన తర్వాత మునిసిపల్ కౌన్సిలర్ మరియు పార్టీ ముఖ్య సభ్యుడయిన రాధాకృష్ణ పూర్తి జిల్లా కమిటీ సోషలిస్టు పార్టీలు చేరాలన్న తీర్మానం అమోదింపబడినది.

జిల్లా కమిటీ యొక్క నిర్ణయాన్ని జిల్లా పి. ఎస్. పి. యొక్క సర్వ సభ్య సమావేశంలో ధృవీకరింపచేయాలని అందుకై ఆగస్టు మొదటి వారంలో జిల్లా కన్వెన్షన్‌ను ఏర్పాటు చేయ నిర్ణయం తీసుకొన్నది. ఈ ధృవీకరణ తర్వాతనే సోషలిస్టు పార్టీలో చేరాలన్న తీర్మానం అమలు జరుపబడగలదు.

పాకిస్తాన్‌కు అమెరికా వ్యాపారుల పెట్టుబడులు

ఇండియా పైదుమ్మెత్తిపోస్తూ న్యూయార్క్‌లో పాక్ ప్రధాని "విఖ్యాటన"

న్యూయార్క్, జులై 25

పాకిస్తాన్ ప్రధాని సుహ్రవర్దీ నిన్న అమెరికా వ్యాపారస్థులసమావేశంలో ప్రసంగిస్తూ వారిసంపదను పాకిస్తాన్‌లో పెట్టుబడిగా పెట్టవలసినదని విజ్ఞప్తి చేశాడు. వారి అసలుకూ, లాభాలకూ గ్యారంటీని వాగ్దానం చేశాడు.

దూర ప్రాచ్య అమెరికా కౌన్సిల్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వారు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో సుహ్రావర్దీ విదేశ పెట్టుబడిదారులకు [illegible] యములను చూచాయగా [illegible] చాడు.

సర్వ హక్కులూ మీకిస్తాము. ఏమంటే పరిశ్రమల జాతీయీకరణపై మాకు ఏమ్మకం లేదు. జాతీయీకరణ సంభవమయ్యే కొన్ని సందర్భాలలో మీకునష్టపరిహారము చెల్లించబడగలదు అని పాక్ ప్రధాని అన్నాడు.

[illegible] మాఫలని సుహ్రావర్దీ అన్నాడు. పాకిస్తాన్ ఫలసాయాభివృద్ధి జరుగుచున్నదనీ, త్వరలో నే స్వయం సమృద్ధం కాగలదనీ అంటూ మా పొరుగుదేశం పీడించకుంటే అని వాక్యం ముగించాడు.

పాకిస్తాన్‌కు గల చిక్కులను వివరిస్తూ వాటిలో ఆహార జాడము, నీటి కొరత సంభవించగలవన్నాడు అంతేకాక దఫదఫాలుగా ఇండియా పీడిస్తున్నదని వాపోయాడు.

తనదేశానికి విదేశ సంబంధాలను పేర్కొంటూ అమెరికాలోతనమిత్రుని సంపాదించుకోగలిగినందుకు సంతృప్తి పడ్డానన్నాడు. ప్రపంచశాంతిని నెలకొల్పటంలో యు. ఎస్. కు సహాయపడగలమనీ అదే మాకు సౌఖ్యప్రదమనీ సుహ్రావర్దీ అన్నాడు.

పాకిస్తాన్‌కు గల మంచి పొరుగును ప్రస్తావిస్తూ యునైటెడ్ కింగ్ డమ్, ఇరాన్, ఇరాక్, టర్కీ, న్యూజిలాండ్ ఆస్ట్రేలియా, జపాన్, ఆఫ్గనిస్తాన్‌లను పేర్కొన్నాడు.

మంత్రి పదవికంటె మతప్రచారకుడే మేలు

పంజాబ్ రెవిన్యూమంత్రి అభిప్రాయం

మోగ, జులై 26

పంజాబ్ రెవిన్యూమంత్రి జ్ఞాని కర్తార్ సింగ్ తనను విమర్శించిన ఒక పత్రిక వ్రాతలకు జవాబిస్తూ మంత్రిగా ఉండటం కంటె మతప్రచారకుడుగా లేక గ్రాంథికుడుగా ఉండటం ఎక్కువ గౌరవప్రదమని పేర్కొన్నారు.

"భగవంతునికి, ఆతని అనుచరులకు మధ్య మతప్రవక్తగా ఉండటం తేలికయిన పనికాదు. మంత్రికావడానికి మాత్రం చాలతక్కువ ప్రయత్నమే చాలు" అని ఆయనన్నారు.

తాను మంత్రి అవడానికి తెల్లని టోపీని గాక నీలవర్ణపు తలపాగను ధరించి సిక్కుల సమావేశాలకుహాజరు కావడం పొరబాటని అతనికి వ్రాసినది. కాంగ్రెసు ఆ టోపీని నిషేధించలేదనీ, అలాచేస్తే తాను పార్టీలో ఉండాలో లేక టోపీరంగును మార్చుకోవాలో నిర్ణయించుకొంటానని ఆయనన్నారు.

బేసిక్ విద్యా జాతీయ సంస్థ

భారత రాజధానిలో సలహా సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జులై 26

బేసిక్ విద్యా జాతీయ సంస్థ సలహా సంఘపు తొలి సమావేశం యిక్కడ యీ నెల 27 వ తేదీన జరుగుతుంది. కేంద్ర విద్యా, శాస్త్ర పరిశోధనా మంత్రిత్వ శాఖలో మంత్రి, యీ సంఘానికి అధ్యక్షుడూ అయిన డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

బేసిక్ విద్యా జాతీయ సంస్థ ఇంతవరకూ సాధించిన పురోగతిని సమీక్షించి, యీ సంస్థలో నిర్వహించవలసిన పరిశోధనా కార్యక్రమాలను గురించీ, యీ సంస్థ అభివృద్ధిని గురించీ యీ సమావేశం చర్చలు జరుపుతుంది.

బేసిక్ విద్యా స్థాయీ సంఘం సిఫార్సులపై యీ జాతీయ సంస్థ 1956 వ సంవత్సరంలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖచే నెలకొల్పబడింది. బేసిక్ విద్యా విధానంలో పరిశోధనలు సాగిస్తూ, బేసిక్ విద్యలో ఉన్నత శిక్షణ గరపడమే యీ సంస్థ లక్ష్యాలు.

ఈ సంస్థలో నిర్వహించే పరిశోధనా కార్యక్రమాలను రూపొందించి, ఆ సంస్థ అభివృద్ధికి దోహదంచే కూర్చడానికి క్రింది వారితో సలహా సంఘం నియమించబడింది.

డాక్టర్ పి. డి. శుక్లా, శ్రీ టి. ఎస్. అవినాశలింగం చెట్టియార్, డాక్టర్ సి. ఎమ్. భాటియా, డాక్టర్ ఇ. ఎ. వైర్స్, డాక్టర్ సలామత్ ఉల్లా, శ్రీ జె. కె. శుక్లా.

దేశంలో టెలివిజన్ నెలకొల్పే సంకల్పం

డబ్బు కొరతవలన వాయిదా పడినట్లు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 26

[illegible] నెలాఖరు నేడు లోక సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ భారత దేశంలో టెలివిజన్‌ను ప్రవేశపెట్టే విషయమై తొందరపడ్డవారిని తాను గత సమావేశంలో చెప్పిన దాని అర్థం ఆ ప్రయోగాన్ని ప్రవేశపెట్టవద్దని కాదని అన్నారు. ఇక్కడ టెలివిజన్ విధానాన్ని ప్రవేశపెట్టి దాని ప్రయోగంలో శిక్షితులైన వారిని పొందితరువాత విస్తరింపజేయ వచ్చునన్నారు.

నేడు లోకసభలో శ్రీ ఎ. ఎ. శర్మ అడిగిన ఒక ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నల సందర్భంగా శ్రీ హెచ్. సి. దాసప్ప ప్రధాని అభిప్రాయాన్ని ప్రస్తావించారు.

ఇంతకు ముందు శ్రీ రాజబహుద్దుర్ సమాచార ప్రసార శాఖా మంత్రి తరపున జవాబిస్తూ డబ్బు కొరతవలన బొంబాయిలో టెలివిజన్‌ను నెలకొల్పడం వాయిదా వేయబడిందన్నారు. ఢిల్లీలో ప్రయోగ యూనిట్‌ను నెలకొల్పాలనే ప్రశ్న యింకా పరిశీలించబడుతున్నది.

తిరిగి పంజాబ్ నదుల వరదలు

యమునానది మట్టం ప్రమాదాన్ని సూచించే గుర్తుకు వచ్చిన వైనం

యమునానగర్, జులై 26

యమునానది నీటి మట్టం తాజీవాలావద్ద నేడు ప్రమాదాన్ని సూచించే గుర్తును అందుకొన్నది. రావినది కూడ వరదలలో ఉంది. చాలా పట్టణాల మధ్య రాకపోకల సౌకర్యాలు నిలిచిపోయినవి.

వరదలకు వెయ్యి మంది మృతి

టోక్యో, జులై 26: ఎడతెగని వర్షాలు, వరదలకు హైయిషులో 1000 మంది వరకూ చనిపోయి ఉంటారని జపాన్ పోలీసులు పేర్కొన్నారు.

కృత్రిమ వర్షాలు

వాషింగ్టన్, జులై 26

పశ్చిమ అమెరికాలో జరిపిన మబ్బులనాటే (క్లౌడ్‌సీడింగ్) పరిశోధనవల్ల ఆ ప్రాంతంలో మబ్బులు పేరుకొనడం బాగా ఎక్కువయిందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ యొక్క వాతావరణం ఖాయిదాను గురించిన సలహా సంఘంవారు ప్రకటించారు. పసిఫిక్ తీర రాష్ట్రాల వెంట నున్న పర్వత పంక్తులలో గాలి వాలున వున్న సానువుల వెంట ఏడత అదినపుకణాల (సిల్వర్ ఆయొడైడ్ పార్టికిల్స్) మబ్బులను నాటటమే ఈ పరిశోధన.

రాజకీయ పక్షాలకు సహాయం

లోక సభలో చర్చ

న్యూఢిల్లీ, జులై 26

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. హెచ్. భగత్ నిన్న లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ సంస్థవారి మెమోరాండంలోని మార్పులను బొంబాయి హైకోర్టు అప్పీలేటు బెంచి స్థిరపరచినటువంటి మరతులను కంపెనీల చట్టం 1956 లో నేర్చుటకు అవకాశము కలదా అని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ వారికి రాజకీయ పక్షములకు చేయబడిన సహాయము విషయమున కోర్టు హారి ఇటీవలి తీర్పు ననుసరించి తీసికొనదలచిన చర్యలను గురించి శ్రీ బారువా మరి ఆర్గురి ప్రశ్నకు ఆర్థిక ఉపమంత్రి సమాధాన మిస్తుండెను. ఈసందర్భంలో కంపెనీల చట్టములో చక్కబరిచే చర్యలు కోర్టుచే సూచింపబడినవి శ్రీ హరేన్ ముఖర్జీ: తాతా కంపెనీ మరియు ఇండియన్ ఐరన్ కంపెనీలు గవర్నమెంటు చర్యలవల్ల నమ్మకమైన ఉపకారం పొందేవి అనే యథార్థ విషయం దృష్ట్యా ఆ కంపెనీలు ఈ లోకసభకు, మరియు ఎన్నికల సంఘానికి చేసియుండే లేక సూచించే సహాయమువల్ల నెమరువేసే ఏర్పాట్లు ఉన్నట్లు దేశం గుర్తించగలుగుతుందని ప్రభుత్వం ఆలోచించగలదా?

శ్రీ టి.టి. కృష్ణమాచారి: ప్రభుత్వ చర్యలమట్టుకు ఈ కంపెనీలు లాభం పొందేవే. కాని గవర్నమెంటు ఆపక్షి చూపిన ఏ రాజకీయ పక్షమునకుగాని ఇవ్వబడిన విరాళములకూ, గవర్నమెంటువల్ల ఈ కంపెనీలు పొందిన ఏ ఉపకారమునకూ ఏమీ సంబంధం ఉండదని నేను చెప్పగలను అన్నారు

శ్రీ బారువా: పెద్ద వ్యాపారస్థుల నుండి రాజకీయపక్షములు సహాయము పొందటాన్ని బొంబాయి హైకోర్టు ఖండించినదని ప్రభుత్వం గుర్తెరిగి యున్నదా?

శ్రీ టి. టి: అది లోక జ్ఞానము, లోకజ్ఞానము అనేది ఏదికలదో దానిని గవర్నమెంటు ఎరిగియుండక పోవట మనేదిలేదు.

శ్రీ బారువా: అట్టి అభ్యర్థనము నిగ్రహించదగినదనే సత్యము గవర్నమెంటు పూర్తిగా గుర్తించిందా?

శ్రీ టి టి: అదియొక అభిప్రాయ ప్రకటన.

శ్రీ సాధన్ గుప్తా: ఉద్దేశింపబడిన సవరణ ఈసభ ముందుకు ఎప్పుడు రాగలదు?

శ్రీ టి. టి. నిశ్చితమైన ఏతేదీనిగాని నేను పేర్కొనజాలను.

ఫిల్ము వ్యక్తుల మూఢ విశ్వాసాలు

"జ్యోతిషంపై మూఢ భక్తి"

బొంబాయి, జులై 26

ఫిల్ములలోని వ్యక్తులు చాల మూఢ విశ్వాసాల్ని కలిగి ఉంటారనీ జ్యోతిషం వారి జీవితంలో ముఖ్యపాత్రను వహిస్తుందనీ శ్రీ బి ఆర్. చోప్రా అనే ఫిల్ము నిర్మాత గిర్గాంకోర్టు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. ఎస్. పరిఖ్ ముందు మధుబాలపై జరుగుచున్న కేసు విచారణ సందర్భంలో తెలియజేశారు.

ఒక నిర్మాత తనఫిల్ము షూటింగ్‌ను ప్రారంభించడానికి ఒక తేదీని నిర్ణయించుకొని విస్తృతమైన ఏర్పాట్లను చేసుకొన్న తరువాత జ్యోతిషుడు అదిమంచిరోజు కాదంటే వెంటనే మాటిమాటికి వాయిదా వేస్తాడని చోప్రా అన్నారు.

కూచిపూడి నాట్యకళానిధి మృతి

విజయవాడ, జులై 26

శ్రీ పైడిపాటి సుబ్బరామ శాస్త్రి యిలా వ్రాస్తున్నారు:

"శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి మృతివలన ఆంధ్రమునకే కాక భారతమునకును తీరనిలోటు కలిగినది వారి కళాకౌశలము పారమైనది. ప్రాంతీయ ప్రభుత్వము సంగీతనాటక పరిషత్తు నేర్పాటుచేయు సందర్భమున వారి సహకారమునుపొందు అవకాశము దేశమునకు లేకపోయినది.

స్త్రీలలోను పురుషులలోను వారి శిష్యులు సమృద్ధిగా ఆంధ్రమునకలరు. నా "నృత్యభారతి"లోని కొన్ని గేయములకు వారు జతులను కూర్చిరి.

శ్రీ నటరాజ రామకృష్ణకూడ వారి వలన కొన్ని విషయములను నేర్చుకొనుచుంటిమని చెప్పిరి. నటలోకగురువు శ్రీ శాస్త్రి ఉత్సాహము వాగ్ధాటియున సైతము ప్రశంసనీయము."

నిత్యసంతోషికి కేన్సర్ వ్యాధి రాదు

లండన్, జులై 26

లండన్‌లోని గేన్ అను పత్రికలో కన్సల్టింగ్ సర్జన్ సర్ హెనిజి ఒగ్లివి మిత్రుడెవరైనా విచారంగా కనిపిస్తే అది కేన్సర్ (రాచకురుపు) ఫలితమేమోనని పరీక్షగా చూస్తాడు.

బ్రిటన్‌లో ప్రముఖ శస్త్రవైద్యుడైన ఆయన సంతోషంగా ఉంటుండే మనిషికి కేన్సర్ వ్యాధి అసలేరాదని నెబుతున్నారు.

లక్షమందికి 48వ వంతు కేన్సర్ వ్యాధి వస్తుంది. ఎవరైనా చనిపోవడం వలన వచ్చే దుఃఖం, ఆర్థిక యిబ్బందులపై లేక ఏదైనా ప్రమాదం వలన కలిగే విచారం కేన్సర్ వ్యాధిని కల్గించ వచ్చునని, సంతోషంగా నిత్యం కాలం గడిపేవారి దరికి ఈ వ్యాధి చేరదనీ ఒగ్లివి పేర్కొన్నారు.

(నేషన్)

లార్డ్సు సభ గ్యాలరీ నుండి నటి కేకలు

లండన్, జులై 26

వర్ లారెన్సు ఆలివర్ భార్య అయిననటీమణి వివిన్ లీగ్ గ్యాలరీలో కూర్చుని లార్డ్సు సభ కార్యక్రమానికి భంగం కల్గించినది.

సభలో 200 సంవత్సరాల నాటి సెయింట్ జేమ్సు థియేటర్‌ను పడగొట్టి అక్కడొక ఆఫీసు భవనాన్ని నెలకొల్పాలనే అంశంపై చర్చ జరుపుతుండగా "దీనికి నానిరసన తెలుపుతున్నాను" అని ఆమె గ్యాలరీనుండి గట్టిగా అరిచింది. ఆ తరువాత సెక్యూరిటీ ఉద్యోగులు ఆమెను బయటికి పంపించారు. ఆ ప్రక్కనే కూర్చున్న ఆమె భర్త ఈ సంఘటనకు చాల సిగ్గుపడినాడు.

హరిజనవాడలో రోడ్డు నిర్మాణం

జడ్‌చర్ల, జులై 25

స్థానిక హరిజన వాడలో త్రోవలు బాగలేక నీరు నిలిచి చాల హీన స్థితిలో వుండెను. అట్టి పరిస్థితిని చూచి హరిజనులందరు కూడి స్వయం కృషితో రోడ్డు నిర్మించుటకు ఉద్యుక్తులైరి. యీ రోడ్డు నిర్మాణంలో జి. అంబురావు, పి. ఇంగయ్య గారల్లు పాల్గొని విశేషంగా కృషి చేసిరి ఇప్పుడు ఒక రోడ్డు పూర్తి అయ్యి యిరు ప్రక్కల నీళ్లు పోవుటకు కాలువలు తీయబడినవి హరిజనవాడలో నాల్గువైపుల పూర్తిగ రోడ్డు నిర్మించుటకు ఒకనెల పట్టగలదు.

జడ్‌చర్లలో హరిజన సంఘం

జడ్‌చర్ల, జులై 25

ఇక్కడి హరిజనులు స్థానిక హరిజన వాడలో సమావేశమై జి. అంబురావు గ్రామ కాంగ్రెసు కార్యదర్శి మరియు బి. ఇంగయ్య కాంగ్రెసు కార్యకర్తగార్ల ఆధ్వర్యమున ఈక్రింది వారిని సభ్యత్వముగా ఎన్నికొనిరి.

అధ్యక్షుడు: దెవల్లెబాలయ్య, కార్యదర్శి: దెవల్లె సాయలు, సభ్యులు: ఎదిరె యెంకన్న, బండమీదిపల్లె చెన్నప్ప, పొట్టల చిన్నయ్య, తప్పెట చిన్న చెన్నయ్య, పొలెపల్లి చంద్రయ్య, కొంగల పెంటయ్య, నడ్డిచిన్న సాయన్న.

డా॥ రాధాకృష్ణన్

మద్రాసు, జులై 26

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ కోయంబత్తూరునుండి ప్రత్యేక విమానంలోనే నిన్న ఉదయం మద్రాసుకు వచ్చారు. ఆయన 28 వ తేదీన ఢిల్లీ వెడుతారు. ఆగస్టు 7 వ తేదీన దూర ప్రాచ్య దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్ళి ఆగస్టు 29 వ తేదీన తిరిగి వస్తారు.

రాజభవన్ వార్తలు

హైద్రాబాద్, జులై 25

గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేదీ నేడు రాజభవన్‌లో నవాబ్ జైన్ యార్జంగ్ బహద్దుర్‌ను కలుసుకొని మాట్లాడారు, ఆయన శ్రీమతి కుసుం త్రివేదీ హైద్రాబాద్‌లోని గుజరాతి ప్రగతి సమాజ్ కార్యవర్గ సభ్యుల్ని భారత సేవక సమాజ్ హైద్రాబాద్ శాఖ కన్వీనర్ శ్రీ గురుచరణ్ దాస్‌ను కూడ కలుసుకొన్నారు. శ్రీ మతి త్రివేదీ సరూనగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోంను సందర్శించినది.

గవర్నర్ కింగ్‌కోఠి (నిజాంగృహం)కు వెళ్ళి వచ్చారు. గవర్నర్, సతీమణితో సహా ముఖ్య మంత్రి యింటికి వెళ్ళి విందులో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జులై 28 వ తేదీన విమానంలో మద్రాసు వెళ్ళి ఆ మరునాడు హైద్రాబాద్‌కు తిరిగి వస్తారు.

తాడేపల్లిగూడెం పిఠాపురం

మున్సిపాలిటీలు

అక్టోబర్ 1 నుండే ఏర్పాటు

హైద్రాబాద్, జులై 26

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం పంచాయతీ బోర్డు 1957 అక్టోబర్ 1 నుండి మునిసిపాలిటీ అవుతుంది. మునిసిపల్ కౌన్సిల్‌లో 20 మంది కౌన్సిలర్లుంటారు.

తాడేపల్లిగూడెం, కడకట్ల, యాగర్ల పల్లి, కాళ్లమూరు నూరుపాడు, జువ్వలపాలెం గ్రామాలలో పశ్చిమ గోదావరి జిల్లాలో 1957 అక్టోబర్ 1 నుండి తాడేపల్లిగూడెం మునిసిపాలిటీని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించినది. ఈ మునిసిపల్ కౌన్సిల్‌లో 18 మంది సభ్యులుంటారు.

చిన్నరకం పారిశ్రామికులకు ఉచిత సలహా

వ్యాపార నిర్వహణలో యివ్వడానికై ప్రాంతీయ సంస్థల్లో కొత్త శాఖల ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 26

చిన్నరకం పారిశ్రామికులకు వ్యాపార నిర్వహణలో ఉచితసలహా యివ్వడానికి కేంద్రవాణిజ్య, మంత్రిత్వ శాఖ నెలకొల్పిన ప్రాంతీయ చిన్నరకం పరిశ్రమలసర్వీసు ఇన్‌స్టిట్యూట్సులలో ఒక ప్రత్యేకశాఖ నెలకొల్పబడింది. ఈ సంస్థలు విస్తృత పరిధిలో యిస్తున్న సాంకేతిక సలహాలకుతోడు, వ్యాపార నిర్వహణలో సలహాలు కూడా యివ్వబడతాయి.

కంపెనీల ఆర్థిక లెక్కలు, కాస్ట్ అక్కౌంటింగువ్యవహారాలు, మార్కెటింగు, కార్మిక శాసనాలు, నిబ్బందికి సంబంధించిన సమస్యలు, బ్యాంకింగు, పరపతి సౌకర్యాలు మొదలైన విషయాలను గురించి సలహాలు యివ్వబడతాయి.

ఈ సంవత్సరం ప్రారంభంవరకూ ఈ సౌకర్యాలు ప్రత్యేకస్థాయిలో జరిగాయి. అప్పటివరకూ సుమారు 1600 మంది చిన్నరకం పారిశ్రామికులు న్యూఢిల్లీలోని ప్రాంతీయసంస్థద్వారా సలహాలు పొందారు. ఇదిగాక యీ సంస్థలలో వ్యాపారనిర్వహణలో స్వల్పకాలిక తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈకాలుగు ప్రాంతీయసంస్థలలోను మొదటి బట్టలో 160 మంది శిక్షణ పొందారు

రేడియో ఐసోటోపులు వినియోగం

ప్యారిస్‌లో సమితి తాలూకు మహాసభకు

న్యూయార్కు, జులై 26

శాస్త్ర పరిశోధనలో రేడియో ఐసోటోపుల వినియోగం గురించి ప్యారిస్‌లో సెప్టెంబరు 9-20 తేదీల మధ్యజరిగే అంతర్జాతీయ మహాసభకు నోబుల్ బహుమాన గ్రహీత అయిన బ్రిటిషు పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త సర్ జాన్ కాక్రాఫ్టు అధ్యక్షత వహిస్తాడు. ఈ సమావేశాన్ని ఐక్యరాజ్య సమితి తాలూకు విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక విషయాల సంస్థ (యునెస్కో) జరుపుతున్నది. హార్వెల్ (ఇంగ్లండు) అణుశక్తి పరిశోధక కేంద్రం డైరెక్టర్ అయిన సర్ జాన్ 1955 లో జినీవాలో జరిగిన అణుశక్తి శాంతి కాల ప్రయోజనాల గురించిన మహాసభకు ఉపాధ్యక్షుడుగా పని చేశాడు.

ఆంధ్ర ప్రదేశ్‌కు ఎగువసభ

90 మంది సభ్యులతో ఏర్పాటు చేయడానికి లోకసభలో బిల్లు

న్యూఢిల్లీ, జులై 25

ఆంధ్రప్రదేశ్‌కు క్రొత్తగా లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను నెలకొల్పడానికీ, బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, బొంబాయి, యు.పి. రాష్ట్రాలలో ప్రస్తుతం గల లెజిస్లేటివ్ కౌన్సిల్స్ సంఖ్యబలాన్ని హెచ్చించడానికీ ఉద్దేశించబడిన ఒక బిల్లును నేడు లోకసభలో న్యాయ శాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ ప్రతిపాదించారు.

ఆంధ్రప్రదేశ్‌కు 90 మంది సభ్యులతో లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను నెలకొల్పాలని ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఆంధ్ర ప్రభుత్వం మాత్రం 93 గురి సభ్యులతో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలని కోరి ఉంది.

బొంబాయి, ఉత్తర ప్రదేశ్‌లలోని ప్రస్తుత లెజిస్లేటివ్ కౌన్సిళ్ళ సంఖ్యాబలాన్ని ఆయారాష్ట్రాలు సూచించినట్లు 72 నుండి 108వరకూ హెచ్చించడానికి, బీహార్‌లో 72 నుండి 96కు, మధ్యప్రదేశ్‌లో 72 నుండి 90 కు, పశ్చిమ బెంగాల్‌లో 51 నుండి 75కు, మద్రాసులో 50నుండి 69కు, పంజాబ్ మైసూరులో 52 నుండి 69 వరకు, లో 40 నుండి 51కు సంఖ్యాబలాన్ని హెచ్చించడానికి ఈబిల్లుఉద్దేశిస్తున్నది.

పాకిస్తాన్‌లో కొత్త పార్టీ ఏర్పాటు

ప్రముఖులపై ప్రదర్శకుల దౌర్జన్యం

ఢాకా, జులై 26

పాకిస్తాన్ డెమాక్రటికు కార్యకర్తలు యిక్కడ సమావేశమై కొత్త అఖిల పాకిస్తాన్ జాతీయ అవామీ పార్టీని నెలకొల్పారు. ఆ సమావేశం జరిగిన హాలువెలుపల పెద్ద జనసమూహం ప్రదర్శనలు చేసింది. వారు హాలులోనికి వెళ్ళగోరిన మియర్ ఇస్కిందర్ మీర్జా, ఎం. పి. మున్నగువారిని కొట్టారు. ఈ కొత్తపార్టీ ప్రధాని సుహ్రావర్దీని తీవ్రంగా విమర్శించినది.

రాష్ట్రపతికి సన్మానం

హైద్రాబాద్, జులై 26

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం నిన్న సాయంత్రం ఆర్మీ అర్డినెన్స్ కోర్ కేంద్రం, తిరుమలగిరి సన్మానంచేసింది. రాష్ట్రపతికి కేంద్రకమాండంట్ కర్నల్ పి. గోపాలయ్య స్వాగతమిచ్చారు.

పాట్నావద్ద 28 వేల ఎకరాల భూమి ముంపు

పాట్నా, జులై 26

షాబాద్ జిల్లాలోని రాంఘర్, మొహానియా, కుర్దా, దుర్గావతి తాణాల్లోని 28 వేల ఎకరాల భూమి వరద నీట మునిగిపోయింది. గ్రాండ్‌ట్రంక్ రోడ్ దాదాపు ఏడెనిమిదిరోజులమునిగి ఉంది.

ఈ ప్రాంతంలో వరదలవలన లక్షన్నర మందికి నిర్వాసం సంభవించింది. బిహార్ డిప్యూటీమంత్రి కేదార్ పాండే వరద ప్రాంతాలలో పర్యటించారు. వరదబాధితులకు లక్ష రూపాయల వరకూ తాత్కాలిక సహాయం చేసేందుకు షాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ వరద ప్రాంతాలకు వెళ్తున్నారు.

అమెరికా ప్రభుత్వంలో 5 లక్షల మంది స్త్రీలు

వాషింగ్టన్, జులై 26

అమెరికా ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగాలలో 5,00,000 మంది స్త్రీలు ఉన్నారని అమెరికా కార్మిక శాఖ శాఖాకు మహిళల బ్యూరో తెలుపుతున్నది.

ఈవారు సివిల్ ఉద్యోగాలలో 20 లక్షల మందికి పైగా ఉన్న ఉద్యోగులలోనూ సుమారు 25 మంది స్త్రీలు ఉన్నారని ఈ బ్యూరో శనివారం నాడు ప్రకటించింది.

మహాత్మాగాంధీ సన్నిహిత సహచరుడైన శ్రీ ప్రభాకరీ కేటి

సాయింత్రం 5-30 గంటలకు గాంధీ భవనంలోని గాంధీ జ్ఞాన మందిరంలో "భూదానంనుండి గ్రామదానం వరకూ" అనే అంశంపై ప్రసంగిస్తారు.



బీచ్ వద్ద లేక సినిమా లో

పరిమళ ద్రవ్యములు గల

ఆఫ్‌ఘన్ స్నో

అందముగా ఉంచును.

6 వ వారము

సోదరప్రేమను అద్భుతముగా నటించిన ఉత్తమ కథానిక.

శ్రీ పిక్చర్స్ వారి

"బంది"



తా: అశోక్‌కుమార్

కిశోర్‌కుమార్,

అనూప్‌కుమార్,

శ్యామ, వీనా రాయ్, నందా,

క్రిష్ణకుమార్,

సంగీతము: హేమంత్ కుమార్.

దర్శకత్వము: సత్యన్ బోస్.

దిల్ షాద్

హైద్రాబాద్

మనోహర్

సికింద్రాబాద్.

నేడు 3-30, 6-30, 9-30 గం॥

విజయా రిలీజ్.

(Trupix)

ప్రకటన

హైద్రాబాదు, ఖైరతాబాదులోని "మహాబూబ్ మంజిల్"లో గల డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు కార్యాలయంలో 1957 ఆగస్టు 8 తేదీన 1957-59వ సంవత్సరానికి గాను గడ్డి కంచెలు, గడ్డికోవులు, సీతాఫలములు, రోపావువ్వు, చింతలు మొదలగు మామిలాలు వేలం వేయబడగలవని ఇందు మూలముగా సమస్త జనులకు తెలియ జేయబడు తున్నది. వివరంగా వేరే ప్రకటనలు చేయబడినవి.

(సం) హుసేన్ బిన్ మొహిసిన్,

డివిజినల్, ఫారెస్టు ఆఫీసరు, అఫారిస్టేషన్ డివిజను హైద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

వెండి తెరమీద మిమ్ములను వినోదపరచు చిత్రములలో ఉత్తమ చిత్రముగా పొగడబడినది.

ఇంపైన సంగీతం, అద్భుత ఘట్టములు గల ఉత్తమ కథానిక:

ఉమా పిక్చర్స్ సమర్పించు

"రాజపుత్రి రహస్యం"

(తెలుగు)

తారాగణం: అంజలి, సి. వరలక్ష్మి, ఎమ్. జి. రామచంద్రన్, కన్నాంబ, రేలంగి, యస్. యస్. క్రిష్ణన్, టి. ఎ, మధురం, ముత్తులక్ష్మి, తంగవేలు.

దర్శకత్వం: పి. నీలకంఠం.

మినర్వా సికింద్రాబాదు. కమల్ హయిద్రాబాదు. మార్కండేయ వరంగల్

నేడు 3 ఆటలు; 2-30, 6-0, 9-30 గంటలు.

ఫ్రమియా రిలీజ్.

Edited Printed and Pubiblicished by N. Narothama Reddy M.A. for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad.